శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## నూతన జిల్లాల ఉద్యోగుల కేటాయింపు పై ఏపీ ఎన్జీవోస్ డిఆర్ఓకి వినతి



**నెల్లూరు, జూలై 2, ప్రభాతవార్త - కలెక్టరేట్** కలెక్టర్ కార్యాలయంలోని గురువారం శంకరణ్ వీడియో కాన్ఫిరెన్స్ హాల్లో రాష్ట్రపతి ఉత్తర్వులు 2025 ప్రకారం కొత్తగా ఏర్పాటు చేయబడిన జిల్లాలకు ఉద్యోగుల కేటాయింపు సంబంధిచిన అంశం పై, జిల్లా రెవెన్యూ అధికారి విజయకుమార్ ఆధ్వర్యంలో జరిగిన గుర్తిపు పొందిన సంఘాలతో జరిగిన సమావేశంలో ఏపీ ఎన్జీవో అసోసియేషన్ నెల్లూరు జిల్లా అధ్యక్షలు బండారుపల్లి. వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి జి. రామకృష్ణ ఈ సందర్బంగా రాష్ట్రపతి ఉత్తర్వులు 2025 సంబందించి జిల్లాలో పని చేయు ఉద్యోగులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా మరియు సీనియర్టీకి ఎటువంటి ఇబ్బంది కలగకుండా మరియు పలు అంశాలపై సుధీర్ఘంగా చర్చించి పలు సమస్యలపై, డీఆర్వో ఎన్ విజయ కుమార్‌కు వినతి పత్రం సమర్పించారు.

## క్రీసీటి భూములను పరిశీలన



**కోట,జులూ 2 ప్రభాతవార్త** కోట మండలం కోత్తపట్నం పంచాయతీ పరిధిలోని క్రీసిటి భూములను గురువారం అధికారులు పరిశీలించారు. ప్రభుత్వ చీఫ్ సెక్రటీరి యువరాజు, ఈజెడ్ఎం. ఏపీఐఐసీ,నెల్లూరు, తిరుప తి జిల్లాల అధికారులు ఆభూములకు సంబంధించిన రికార్డులను నిశితంగా పరిశీలించారు. ఆభూములు వివరాల ను కోట మండల తహిసీల్దార్, కె.జయజయరావు వివరించారు. వారు వెంట గూడూరు ఆర్డిఒ అరుణకుమారి ఉన్నారు.

# నెల్లూరు ప్రభుత్వ స్కూళ్లకు కార్పొరేట్ హంగులు

- ప్రభుత్వ విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు - ఆర్.ఎస్.ఆర్ స్కూల్‌లో ఉన్నత స్థాయి సమీక్ష - మంత్రి పొంగూరు నారాయణ



**నెల్లూరు వైద్యం, జూలై 2, ప్రభాతవార్త** నెల్లూరు ప్రభుత్వ స్కూళ్లకు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ అమలు చేస్తున్న విద్యా విధానంతో కార్పొరేట్ హంగులు కనిపిస్తున్నాయని, ప్రభుత్వ విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని రాష్ట్ర పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ అన్నారు.మంత్రి నారాయణ ఆధ్వర్యంలో ఆర్.ఎస్.ఆర్ స్కూల్‌లో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.

**మంత్రి నారాయణ మాట్లాడుతూ** పేద విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి విద్య అందిస్తున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, పొంగూరు శరణిలతో కలిసి ఉపాధ్యాయులతో సమీక్షలో మంత్రి పాల్గొన్నారు. గత ఐదేళ్లుగా మూతపడిన వి.ఆర్ స్కూల్‌ను ప్రభుత్వం రాగానే పునఃప్రారంభించామని దాతలు దేవిరెడ్డి సుధాకర్ రెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిల సహాయంతో స్కూళ్లు అద్భుతంగా మారాయన్నారు. పాత రేకుల షెడ్ల స్థానంలో కోట్లాది రూపాయలతో 41 అధునాతన గదుల నిర్మాణ పనులు చేపట్టామన్నారు.అందుకు నారాయణ విద్యాసంస్థల ఫౌండేషన్ సపోర్ట్ ఇస్తోందన్నారు. అలాగే స్టడీ మెటీరియల్‌తో ప్రభుత్వ విద్య బలోపేతం చేసామన్నారు. ప్రభుత్వ స్కూళ్లలో విద్యా ప్రమాణాలపై జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిరంతర సమీక్షలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. నగరంలోని 15 పాఠశాలలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోని జెడ్పీ స్కూళ్లను కూడా మోడల్ స్కూల్స్‌గా తీర్చిదిద్దుతామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. నెల్లూరులోని ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చి విద్యావ్యవస్థలో సరికొత్త విప్లవానికి నాంది పలుకుతున్నట్లు రాష్ట్ర పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. స్టోన్ హౌస్ పేటలోని ఆర్.ఎస్.ఆర్ పాఠశాల ఆధునీకరణ పనులను గురువారం మంత్రి పరిశీలించారు. జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, కుమార్తె పొంగూరు షరణిలతో కలిసి ఉపాధ్యాయులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆర్ఎస్ఆర్‌లో పాత రేకుల షెడ్ల స్థానంలో 41 గదులతో అత్యాధునిక భవనాలను నిర్మించడమే కాకుండా, నారాయణ విద్యాసంస్థల ఫౌండేషన్ సపోర్ట్‌తో ప్రభుత్వ స్కూళ్లలోనే కార్పొరేట్ స్థాయి నాణ్యమైన విద్యను అందిస్తామని మంత్రి తెలిపారు. నగరంలోని 15 స్కూళ్లతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోని జెడ్పీ స్కూళ్లను కూడా ఆదర్శ పాఠశాలలుగా తీర్చిదిద్దుతామని వెల్లడించారు. గత ఐదేళ్లుగా నిర్లక్ష్యానికి గురై మూతపడి ఉన్న వి.ఆర్ స్కూల్‌ను, కూటమి ప్రభుత్వం రాగానే ఇచ్చిన హామీ మేరకు వెంటనే పునఃప్రారంభించామని తెలిపారు. ఈ స్కూల్లో కేవలం 1,000 సీట్లు ఉంటే, రికార్డు స్థాయిలో 2,000 మందికి పైగా విద్యార్థులు అడ్మిషన్ల కోసం పోటీ పడటం ప్రభుత్వ పాఠశాలలపై పెరిగిన నమ్మకానికి నిదర్శనమన్నారు. ఇదే స్ఫూర్తితో నెల్లూరు నగరంలోని మరో 15 పాఠశాలలను దాతల సహకారంతో కార్పొరేట్ స్థాయిలో డెవలప్ చేయాలని నిర్ణయించామని, దాతలు దేవిరెడ్డి సుధాకర్ రెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ల ఆర్థిక సహాయంతో కోట్ల వ్యయంతో నూతన భవనాలను నిర్మించామన్నారు. మౌలిక సదుపాయాలకే పరిమితం కాకుండా, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి విద్యను అందించేందుకు నారాయణ విద్యాసంస్థల ప్రతినిధి పొంగూరు షరణి నేతృత్వంలో ప్రత్యేక ఫౌండేషన్ కోర్సులు, స్టడీ మెటీరియల్, క్వశ్చన్ పేపర్లను ఉచితంగా అందజేస్తూ అండగా నిలుస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ స్కూళ్లలో ప్రతిభావంతులైన ఉపాధ్యాయులు, కష్టపడే విద్యార్థులు ఉన్నారని, వారికి సరైన మార్గదర్శకత్వం అందిస్తే అద్భుతాలు సాధిస్తారన్నారు. స్కూళ్లలో విద్యా ప్రమాణాలపై నిరంతర నిఘా ఉంచేందుకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో క్రమం తప్పకుండా సమీక్షలు జరుగుతాయని, నగరంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోని జెడ్పీ స్కూళ్లను కూడా వేగంగా ఆధునీకరించి ప్రభుత్వ విద్యా రంగంలో సరికొత్త రికార్డు సృష్టిస్తామని నారాయణ ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ నందన్, డిఈఓ బాలాజీ రావు,డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్ళపాక అనూరాధ, మాజీ జెడ్పిటిసి విజేతా రెడ్డి, కార్పొరేటర్ కిన్నెర మాల్యాద్రి, ప్రభుత్వ హైస్కూల్స్ ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# నార్త్ రాజుపాళెం జెడ్పీహెచ్ఎస్‌ను రూ.20 లక్షలతో అభివృద్ధి

- వీపీఆర్ అమృతధార ప్రారంభం.. విద్యార్థుల వద్దకే భోజనం వడ్డించాలని ఆదేశం - కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి





**కొడవలూరు, జూలై 2, ప్రభాతవార్త :** నార్త్ రాజుపాళెం జెడ్పీహెచ్ఎస్ ను అన్ని మౌలిక వసతులతో ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దనున్నట్లు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తెలిపారు. గురువారం నార్త్ రాజుపాళెం గ్రామ పంచాయతీ పరిధిలోని జెడ్పీహెచ్ఎస్‌లో వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అభివృద్ధి చేసిన తరగతి గదులు, వీపీఆర్ అమృతధార వాటర్ ప్లాంటు ప్రారంభించి మాట్లాడారు. గతంలో నిర్వహించిన మెగా పేరెంట్స్-టీచర్స్ సమావేశం సందర్భంగా పాఠశాలను పరిశీలించినప్పుడు అపరిశుభ్ర వాతావరణం, లైబ్రరీని, స్టోర్‌రూమ్ వినియోగించడం, ఒకే గదిలో రెండు, మూడు తరగతులు నిర్వహించడం వంటి సమస్యలు కనిపించాయని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో నాడు-నేడు పనులు పూర్తిస్థాయిలో చేపట్టకపోవడంతోనే ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. దీంతో వీపీఆర్ ఫౌండేషన్, సీఎస్ఆర్ నిధుల ద్వారా తొలుత రూ.15 లక్షలు ప్రకటించగా, ప్రస్తుతం దాదాపు రూ.20 లక్షలు వెచ్చించి తరగతి గదుల అభివృద్ధి, ఇతర మౌలిక వసతులు కల్పించినట్లు చెప్పారు. మిగిలిన పనులను కూడా త్వరలో పూర్తి చేసి పాఠశాలను అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని, విద్యార్థులకు బెంచీలు, సైకిళ్లు కూడా అందజేస్తామని తెలిపారు. పాఠశాలలో సురక్షిత తాగునీటి సౌకర్యం కల్పించేందుకు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో వీపీఆర్ అమృతధార్ర వాటర్ ప్లాంటు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో 2017 నుంచి ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఇప్పటివరకు నెల్లూరు జిల్లాలో 200, కోవూరు నియోజకవర్గంలో 28 వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేసినట్లు వివరించారు. వాటిలో కోవూరు మండలంలో 6, బుచ్చిరెడ్డిపాళెం మండలంలో 3, విడవలూరు మండలంలో 7, ఇందుకూరుపేట మండలంలో 8, కొడవలూరు మండలంలో 4 ప్లాంట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన మౌలిక వసతులు, పౌష్టికాహారం, యూనిఫారాలు, పాఠ్యపుస్తకాలు అందుతున్నాయని చెప్పారు. ఈ పాఠశాలలో విద్యార్థులు కిచెన్ నుంచి భోజనం తీసుకెళ్లి వరండాలో కూర్చుని తినడం గమనించానని, ఇకపై విద్యార్థుల వద్దకే భోజనం తీసుకొచ్చి వడ్డించే విధానాన్ని అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. కోవూరు నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఇదే విధానం అమలు చేయాలని సూచించారు. పాఠశాలల పరిశుభ్రత, ప్రభుత్వ సేవలు ప్రతి విద్యార్థికి చేరేలా చూడడం అధికారుల బాధ్యత అని అన్నారు. వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "వీపీఆర్ నేత్ర కార్యక్రమం ద్వారా ఉచిత కంటి పరీక్షలు, కళ్లజోళ్లు, అవసరమైన వారికి కంటి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. ఇటీవల కొడవలూరు మండలంలో 24 రోజుల పాటు నిర్వహించిన శిబిరాల్లో 8,438 మంది కంటి పరీక్షలు చేయించుకోగా, 5,706 మందికి ఉచితంగా కళ్లజోళ్లు పంపిణీ చేసినట్లు చెప్పారు. ప్రస్తుతం కోవూరు మండలంలో కూడా ఈ సేవలు కొనసాగుతున్నాయని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పార్టీలకు అతీతంగా వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా ప్రజాసేవ కార్యక్రమాలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ కొడవలూరు మండల అధ్యక్షుడు నాపా వెంకటేశ్వర్లు నాయుడు, తహశీల్దార్ కె.స్ఫూర్తి రెడ్డి, ఎంపీడీవో వెంకట సుబ్బారావు, మండల విద్యాశాఖ అధికారి వసంతకుమారి, నాయకులు కరకట్టి మల్లికార్జున్, తువ్వర ప్రవీణ్‌కుమార్, బండి కిరణ్‌మార్, సిద్ధార్థ, బాబి, భూలోకం విజయకుమార్, కేతిరెడ్డి వెంకటరమణారెడ్డి, గరికపాటి రాజేంద్ర, జొన్న శివకుమార్, కోవూరు వెంకీ, నక్క రమణయ్య, సతీష్రెడ్డి, వివిధ శాఖల అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గిరిజన మహిళపై దాడిచేసిన వారిని అరెస్టు చేయకపోతే ఉద్యమిస్తాం

మాజీ ఎస్‌టి కమిషన్ ఛైర్మెన్, ఎమ్మెల్సీ కుంభ రవిబాబు





**కావలి, జులై 2 ప్రభాతవార్త :** గిరిజన మహిళను వివస్థను చేసి దాడి చేసిన వారిని అరెస్టు చేయకపోతే వైసిపి ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని రాష్ట్ర ఎస్‌టి కమిషన్‌మాజీ ఛైర్మెన్ ఎమ్మెల్సీ కుంభ రవిబాబు తెలిపారు. ఇటీవల దాడికి గురైన కావలి కచేరి మిట్టకుచెందిన గిరిజన మహిళ సుకుమారి నివాసానికి వైసిపి ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఎమ్మెల్సీ కుంభ రవిబాబు, మాజీ మంత్రి, వైసిపి జిల్లా అధ్యఓఉలు కాకాని గోవర్ధన్‌రెడ్డి, రాష్ట్ర ఎస్‌టి సెల్ అధ్యక్షులు సురేంద్రలు వెళ్ళి పరామర్శించారు.

**కుంభ రవిబాబు మాట్లాడుతూ** గిరిజన మహిళపై జరిగిన దాది దారుణమని దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలని తెలిపారు. మహిళకు న్యాయంజరగకపోతే తమ ఎంపీలతో కలసి కేంద్రం దృష్టికి తీసుకువెళ్ళడం జరుగుతుందన్నారు. ఆ మహిళ ఎరుకుల కులానికి చెందిన వారిని తహశీల్దార్ శ్రావన్‌కుమార్ బిసి-ఈ కులానికి సంబందించిన ముస్లిం మహిల అని సర్టిఫికెట్‌ను ఇవ్వటమేంటని ప్రశ్నించారు. ఆమె తండ్రి ఎరుకుల కులానికి చెందిన వారని తండి ఏ కులం అయితే వారి పిల్లలకు కూడా అదే కులం వర్తిస్తుందన్నారు. సిఎం చంద్రబాబునాయుడు పాలనలో రాష్ట్రంలో రాక్షస పాలన నడుస్తొందన్నారు. రెవెన్యూ వారు ఇచ్చిన సర్టిఫికెట్ హ్యూమన్‌రైట్స్, కేంద్ర షెడ్యూల్ ట్రైబల్ మంత్రికి అందజేసి ఫిర్యాదు చేయడం జరుగుతుందన్నారు. 24గంటలో డిఎస్‌పి విచారణ చేసి నిందితులను అరెస్టు చేయాలని తెలిపారు. ఈ రాష్ట్రంలో ఎస్‌టిలపై దాడిచేసే మైకాపా సహించదని తెలిపారు. బాధితురాలికి న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదన్నారు. రెడ్‌బుక్ పేరుతో బిఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తున్నారని తెలిపారు.

**మాజీ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ** సిఎం చంద్రబాబునాయుడు మహిళపై ఎవరైనా చేయి వేస్తే అదే రోజు ఆఖరి రోజు అవుతుందని చెప్పడం జరిగిందన్నారు. గిరిజన మహిళపై దాడి జరిగితే ఇన్ని రోజులైనా దాడికి పాల్పడిన వారిని అరెస్టు చేయడం లేదా బాదితురాలిని పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. కేసును నీరుగార్చే ప్రయత్నాలు చేస్తున్నారని వైసిపి బాధితురాలికి అండగా నిలుస్తామన్నారు. తప్పుచేసిన వారిని పోలీస్,, రెవెన్యూ అధికారులు భారీ మూల్యాన్ని చెల్లించుకోక తప్పదన్నారు.

**మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ** గిరిజన మహిళపై దాడిజరిగి ఇన్ని రోజుల అయినా దాడిచేసిన వారిని అరెసుట చేయకపోవడం దారుణమన్నారు. దాడిజరిగిన మహిళను పరామర్శించడానికి కూడా రాలేని నాయకులు ఆ మహిళకు అండగా నిలుస్తారని ఎలా చెబుతున్నారో అర్థం కావడం లేదన్నారు. బాధిత మహిళకు న్యాయం జరిగే వరకు వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి సూచనలతో అండగా ఉంటామన్నారు.

**రాష్ట్ర ఎస్‌టి సెల్ అధ్యక్షులు నరేంద్ర మాట్లాడుతూ** ఎమ్మెల్యే దాడి చేసిన వారిని శిక్షించాల్సిందిపోయి కాపడడం ఎంతవరకు సమంజసం అన్నారు. ఇంత జరుగుతుంటే రాష్ట్ర హోంమంత్రి ఏం చేస్తొందో అర్థం కావడం లేదన్నారు. హోమ్‌మంత్రి ఆమె శాఖలో తప్ప అన్ని శాఖల్లో తలదూర్చుతుంద న్నారు. ఇలాంటివి ఉండబట్టే ఇబ్రహీం లాంటివారు రెచ్చిపోతున్నారన్నారు. కూటమి పాలనలో సిఎం, డిప్యూటి సిఎం లా అండ్ అర్డర్ పూర్తిగా గాడి తప్పిందన్నారు. బాధితురాలికి న్యాయం జరిగకపోతే వైసిపి పార్టీ ఆధ్వర్యంలో భారీస్థాయిలో ఉద్యమిస్తామన్నారు. రాబోయే 24గంటల్లో కేసు నమోదు చేసి నిందితులను అరెస్టు చేయాలన్నారు. అలా జరగని పక్షంలో రాష్ట్రస్థాయి కాకుండా డిల్లీ స్థాయిలో ఫిర్యాదు చేసి వైసిపి ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కనుమర్లపూడి వెంకటనారాయణ, జిల్లా కార్యదర్శి గంధం ప్రసన్నాంజనేయులు, జిల్లా ఎస్‌సిసెల్ అధ్యక్షులు పందిటి కామరాజు తదితర వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు రూ.10 లక్షల సాయం

- ప్రభుత్వ పరిహార చెక్కు అందజేసిన వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి



**కోవూరు, జూలై 2, ప్రభాతవార్త** రోడ్డు ప్రమాదంలో తల్లిదండ్రులను కోల్పోయి అనాథలైన ఇద్దరు చిన్నారులకు ప్రభుత్వం మంజూరు చేసిన రూ.10 లక్షల చెక్కును కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి గురువారం నెల్లూరులోని తన కార్యాలయంలో అందజేశారు. గత ఏడాది సెప్టెంబర్ 17న ఇందుకూరుపేట మండలం అరుంధతి వాడకు చెందిన చల్లగుండ్ల శీనయ్య, ఆయన భార్య లక్ష్మి ఆత్మకూరు వెళ్లి తిరిగి వస్తుండగా సంగం సమీపంలో వారి కారును లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో శీనయ్య, లక్ష్మి మృతి చెందారు. ఈ విషాద ఘటనతో వారి కుమార్తె చందు ప్రియ, కుమారుడు విశ్వాంత్ అనాథలుగా మిగిలారు. ప్రమాదం జరిగిన వెంటనే ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి, చిన్నారులకు ధైర్యం చెప్పారు. అనంతరం తన వంతు బాధ్యతగా, ఇద్దరు పిల్లల పేరిట రూ.1 లక్ష చొప్పున బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి, సంబంధిత పత్రాలు అందజేశారు. ఇద్దరు పిల్లలకు 18 ఏళ్ల వరకు అంగన్వాడీ తరఫున నెలకు రూ.4 వేలు అందేలా చర్యలు తీసుకున్నారు. ఇప్పుడు మృతులిద్దరికీ ఒక్కొక్కరికి రూ.5 లక్షల చొప్పున మొత్తం రూ.10 లక్షల ప్రభుత్వ పరిహారం మంజూరైంది. జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ద్వారా అందిన చెక్కును ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని, చిన్నారుల భవిష్యత్తు కోసం అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లప్పుడూ కృషి చేస్తామని తెలిపారు.

# నెల్లూరులో కృషి భవన్ ప్రారంభం..

- ప్రాథమిక రంగ అభివృద్ధికి మరింత ఊతం
- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల



**నెల్లూరు, జూలై 2, ప్రభాతవార్త -అగ్రికల్చర్** జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన సమావేశ మందిరం కృషి భవన్‌ను జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ఆర్థికాభివృద్ధిలో వ్యవసాయం, ఉద్యానవనం, మత్స్య, పశుసంవర్థక రంగాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. జిల్లా స్థూల దేశీయోత్పత్తిలో ఈ రంగాల వాటా సుమారు 34 శాతం ఉండగా, జిల్లా జనాభాలో దాదాపు 60 శాతం మంది జీవనోపాధి కోసం ఈ రంగాలపైనే ఆధారపడుతున్నారని పేర్కొన్నారు. రైతులకు ప్రభుత్వ పథకాలు, ఆధునిక వ్యవసాయ సాంకేతికతలను క్షేత్రస్థాయిలో చేరవేసేందుకు ప్రతి గ్రామం నుంచి ఒక రైతును ఛాంపియన్ ఫార్మర్‌గా ఎంపిక చేసే కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ విధానం ద్వారా రైతులకు మెరుగైన అవగాహన, శిక్షణ అందుతోందని చెప్పారు. వ్యవసాయ, ఉద్యానవన, ఏపీఎంఐపీ, పశుసంవర్థక, మత్స్యశాఖ అధికారులు సమన్వయంతో ఒక బృందంలా పనిచేస్తూ రైతుల సంక్షేమానికి కృషి చేస్తున్నారని కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ సత్యవాణిని సత్కరించారు. రైతులకు క్రమబద్ధమైన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించేందుకు, వారితో ప్రత్యక్షంగా సమావేశాలు ఏర్పాటు చేసేందుకు కృషి భవన్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ భవన నిర్మాణాన్ని తక్కువ సమయంలో పూర్తి చేసిన పంచాయతీరాజ్ శాఖ అధికారులను ప్రత్యేకంగా అభినందించారు. రాబోయే రోజుల్లో ప్రాథమిక రంగంలో వాల్యూ అడిషన్పై ప్రత్యేక దృష్టి సారించి, ప్రభుత్వ పథకాల అమలును మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా చేపట్టాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల దిశానిర్దేశం చేశారు. వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మంత్రి నారాయణ

- ఏటా 10 కోట్లు ఐదేళ్లలో 50 కోట్లు నారాయణ కార్యకర్తల సంక్షేమ నిధి ప్రగతి
- సొంత నిధులతో కార్యకర్తలకు ఆర్థిక సహాయం అందచేసిన మంత్రి కుమార్తె షరణి
- నాన్నగారి ఆశయ సాధనలో ఒక కార్యకర్తలా అడుగులు వేస్తా - పొంగూరు షరిణి
- నెల్లూరు గోమతి నగర్ వేదికగా 155 మంది కార్యకర్తలకు 39.80 లక్షల చెక్కుల పంపిణీ



**నెల్లూరు, జూలై 2, ప్రభాతవార్త - వైద్యం** నాయకుడంటే ఆర్డర్లు వేసేవాడు కాదు.. ప్రజల కష్టాల్లో భాగస్వామి అయ్యేవాడని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మరోసారి నిరూపించారు. నెల్లూరు గోమతి నగర్ క్యాంప్ కార్యాలయం వేదికగా ఇచ్చిన మాట ప్రకారం ఐదేళ్లలో ఏకంగా 50 కోట్ల రూపాయల సొంత నిధులతో ఏర్పాటు చేసిన కార్యకర్తల సంక్షేమ నిధి నుండి భారీ ఆర్థిక సహాయాన్ని అందించారు. కష్టాల్లో ఉన్నామని ఆర్థికసాయం కోరిన 155 మంది కార్యకర్తలకు 39 లక్షల 80 వేల విలువైన చెక్కులను మంత్రి నారాయణ కుమార్తె పొంగూరు షరిణి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపల్ శాఖ మంత్రిగా నెల్లూరు రూపురేఖలు మార్చిన విజనరీ లీడర్ నాన్నగారని, సామాన్య కార్యకర్తకు సైతం ఆయన తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయన్నారు. నెల్లూరు అభివృద్ధి నాన్నగారి శ్వాస కార్యకర్తల సంక్షేమమే ఆయన ధ్యాస అని చెప్పారు. నాన్న ఆశయ సాధనలో తాను కూడా ఒక కార్యకర్తలా అడుగులు వేస్తానన్నారు. డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ నెల్లూరు నగర నియోజకవర్గంలో పార్టీ కోసం కష్టపడిన 155 మంది కార్యకర్తలకు 39 లక్షల 80 వేల ఆర్థిక సహాయాన్ని నారాయణ కుమార్తె షరణి చేతుల మీదుగా పంపిణీ చేసారని తెలిపారు. ఎన్నికల ఫలితాలతో సంబంధం లేకుండా, కార్యకర్తల సంక్షేమం కోసం తన సొంత కుటుంబ సంపాదన నుండి ప్రతి ఏటా 10 కోట్లు కేటాయిస్తానని ఇచ్చిన మాట ప్రకారం నారాయణ ఈ నిధులను అందిస్తున్నారన్నారు. పోలింగ్ ముగిసినప్పటి నుండి ఇప్పటి వరకు మొత్తం 802 మంది కార్యకర్తలకు నేరుగా చెక్కుల రూపంలో ఆర్థిక సహాయం అందజేయడం విశేషం అని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలతో సంబంధం లేకుండా కార్యకర్తల పిల్లల చదువులకు, వైద్య ఖర్చులకు, కుటుంబ శుభ, అశుభ కార్యాలకు నారాయణ కుటుంబం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని కొనియాడారు. మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్ళపాక అనురాధ, మాజీ జెడ్పీటీసీ విజేత రెడ్డి, నగర అధ్యక్షుడు మామిడాల మధు, కార్పొరేటర్ రామకృష్ణ, స్థానిక టిడిపి నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎరువులు, విత్తనాలు రైతులకు సకాలంలో అందేలా చర్యలు తీసుకోండి

**– వ్యవసాయ శాఖ జేడీ పి. సత్యవాణి**




**నెల్లూరు అగ్రికల్చర్, జూలై 2, ప్రభాతవార్త :** వ్యవసాయ శాఖ ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అర్హులైన రైతులందరికీ అందేలా అధికారులు కృషి చేయాలని ఆ శాఖ జాయింట్ డైరెక్టర్ పి. సత్యవాణి పిలుపు నిచ్చారు. నెల్లూరులోని జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఆ శాఖ సమావేశాల కొరకు నూతనంగా నిర్మించిన కృషి భవన్‌ను గురువారం జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సత్యవాణి మాట్లాడుతూ రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని వ్యవసాయ శాఖ సిబ్బంది అంకితభావంతో పని చేయాలన్నారు. ప్రతి రైతుకు ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేయాలని సూచించారు. నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామస్థాయిలో వ్యవసాయ విస్తరణ సేవలను మరింత బలోపేతం చేయాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ డీపీఎం ఉషారాణి జిల్లాలో అమలు అవుతున్న వివిధ వ్యవసాయ పథకాలు, కార్యక్రమాల పురోగతిపై సమగ్రంగా చర్చించారు. వ్యవసాయ పథకాలను రైతులకు సమర్థవంతంగా చేరవేసేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

## జగన్ కంటే పిచ్చి తుగ్లకే నయం

**– నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి**



**నెల్లూరు, జూలై 2, ప్రభాతవార్త – వైద్యం :** జగన్ కంటే పిచ్చి తుగ్లకే నయం అని నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి అన్నారు. ఆయన నెల్లూరులోని ఎన్టీఆర్ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ తుగ్లక్ ఒక్కసారే రాజధాని మారిస్తే, జగన్ మూడు సార్లు రాజధాని మారుస్తానని చెప్పాడన్నారు. లెవెన్ రెడ్డి జగన్ కాస్త అయోమయం జగన్నాధం అయిపోయాడని అవహేళన చేశారు. 2019లో అమరావతి రాజధాని అన్నాడు, అధికారంలోకి వచ్చాక 3 రాజధానులు అన్నాడు, ఇప్పుడు మావిగన్ అంటున్నాడని తెలిపారు. 2029లో కూడా నేను ఓడిపోతున్నాను, కూటమి అధికారంలోకి వస్తుందని జగన్ తన ప్రెస్ మీట్‌తో ప్రకటించాడని తెలిపారు. జగన్ కంటే పిచ్చి తుగ్లక్కే నయం అని నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి విమర్శించారు. 2019 ఎన్నికల సమయంలో అమరావతినే రాజధానిగా చెబుతూ, అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు రాజధానుల ప్రతిపాదన తీసుకొచ్చారని విమర్శించారు. చరిత్రలో తుగ్లక్ ఒక్కసారి మాత్రమే రాజధానిని మార్చాడని, కానీ జగన్ మాత్రం మూడు రాజధానుల పేరుతో ప్రజలను అయోమయానికి గురిచేశారని అన్నారు. 2029 ఎన్నికల్లో కూడా కూటమి ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని జగన్ స్వయంగా తన ప్రెస్ మీట్ ద్వారా చెబుతున్నారని ఎద్దేవా చేశారు. అమరావతి అంటే ఇష్టం లేని జగన్ అక్కడికి రౌడీలను పంపించారని, అమరావతి పరిరక్షణ పేరుతో వచ్చిన వారిని రైతులే కోడిగుడ్లతో ఆందోళన చేసారని అన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా వైసీపీ వ్యవహరిస్తోందని కోటంరెడ్డి శ్రీనివాసులు ఆరోపించారు. అమరావతి శరవేగంగా అభివృద్ధి చెందుతుండటం జగన్‌కు నచ్చడం లేదన్నారు. పెట్టుబడిదారులు ఏపీకి రాకుండా బెదిరింపులకు పాల్పడుతున్నారని కూడా విమర్శించారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో ఒక్క కొత్త ఫ్యాక్టరీ కూడా తీసుకురాలేదని ఆరోపించిన ఆయన పార్లమెంట్ చట్టబద్ధత కల్పించిన అమరావతిని మార్చే హక్కు జగన్‌కు లేదన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో వైసీపీ నేతలు స్వేచ్ఛగా తిరుగుతున్నారని, కానీ తమ హయాంలో తనపై అప్పటి సీఐ రాములు నాయక్ ఆధ్వర్యంలో హత్యాయత్నం జరిగిందని గుర్తు చేశారు. తమది అంబేద్కర్ రాజ్యాంగం ప్రకారం నడిచే పాలన అని, వైసీపీది రాజారెడ్డి రాజ్యాంగం అని విమర్శించారు. టీడీపీ కార్యకర్తలు తలచుకుంటే వైసీపీ నేతలు రోడ్డుపై తిరగలేరని, అయితే అలాంటి సంస్కృతి తమ పార్టీది కాదని కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి వ్యాఖ్యానించారు.

## భూగర్భ జలాలు పెంచితే రూ.2 కోట్లు

**– కేంద్రం నజరానా**



**కోట, జూలై 2 ప్రభాతవార్త :** జలసంరక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్దపీట వేస్తున్నాయి. జలధార –జలహారతి కింద భూగర్భ జలాలను పెంచే పనులకు ప్రాధాన్యత ఇస్తున్నాయి. జల సంరక్షణలో పోటీతత్వాన్ని పెంచడంతో పాటు స్ఫూర్తిదాయక కార్యక్రమాలకు ప్రోత్సాహాన్ని అందించేందుకు కేంద్రం ముందుకొచ్చింది. జల్ సంచాయ్ జన్ భాగీధారి కార్యక్రమాన్ని అమల్లోకి తెచ్చింది. గత రెండేళ్లలో ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన జల సంరక్షణ పనులు పరిశీలిస్తోంది. భూగర్భ జలాలను పెంచితే జిల్లాకు రెండు కోట్ల రూపాయలు నజరానా అందించనుంది. జిల్లాలో గ్రామాల వారీగా చేపట్టిన జలసంరక్షణ పనులను జల్ సంచాయ్ భాగీధారి పోర్టల్‌లో నమోదు చేయనున్నారు. చెరువుల్లో పూడికతీత, ఇంకుడుగుంతలు, పంటల సేద్యం గుంతలు, చెక్‌డ్యాంలు, ఊటబావులు పునరుద్ధరణ వంటి పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని కేంద్రం మార్గదర్శకాలు జారీ చేసింది. చేతిపంపుల వద్ద, ప్రభుత్వ కార్యాలయాల్లో సామూహిక ఇంకుడుగుంతల నిర్మాణానికి ప్రాధాన్యత సూచించింది. వాన నీరు భూమిలోకి ఇంకేలా ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టేలా జలసంరక్షణ చర్యలు ఉంటే మెరుగైన ర్యాంక్‌తో పాటు నజరానా అందే అవకాశం ఉంటుంది.

## మీరే పూరించండి

**– ఎన్యూమరేషన్ ఫారాలు పూర్తి చేయడంలో ఓటర్ల ఇబ్బందులు**



**కోట, జూలై 2 ప్రభాతవార్త :** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో ఎన్యూమరేషన్ ఫారాలను పూర్తి చేయడంలో ఓటర్లు అయోమయానికి గురవుతున్నారు. 2002 నాటి జాబితా ప్రకారం అప్పట్లో ఎన్నికల్లో ఎక్కడ ఓటు వేశారు, అసెంబ్లీ నియోజకవర్గం, పోలింగ్ కేంద్రం నంబర్‌ను నింపాల్సి ఉంది. అప్పటికి ఓటు లేకుంటే తండ్రి, తల్లికి ఓటు ఎక్కడ ఉందో నింపాలి. అప్పటి వివరాలను ఈసీఐనెట్ వెబ్‌సైట్‌లోకి వెళ్లి 2002 ఎస్ఐఆర్ ఓటరు జాబితాను పరిశీలించవచ్చు. అప్పట్లో ఏ నియోజకవర్గంలో ఓటు వేశారో ఎంపిక చేసి పోలింగ్ బూత్ నంబర్‌ను గుర్తించాలి. సంబంధిత పూర్తి వివరాలు సక్రమంగా లేకపోవడం సమస్యగా మారింది. దీంతో చాలామంది ఓటర్లు బీఎల్ఓలపైనే భారం వేస్తున్నారు. ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ చివరి దశకు చేరుకుంది. 2025 ఓటర్ల జాబితా ప్రచురణ తర్వాత ఓటర్లు ఇళ్లు మారి ఉంటే వారి చిరునామాలను వెతకడం బీఎల్ఓలకు కష్టంగా ఉంది. ఈ నెల 14వ తేదీలోగా ఫారాలను పంపిణీ చేసి, పూర్తి చేసిన వాటిని డిజిటలైజేషన్ చేసే ప్రక్రియ పూర్తికి బీఎల్ఓలు ప్రయత్నిస్తున్నారు.

## ఎస్ఐఆర్ ప్రోగ్రామ్‌పై నిర్లక్ష్యం తగదు



**కోవూరు, జూలై 2 ప్రభాతవార్త :** ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రస్తుతం జరుగుతున్న ఎస్ఐఆర్ కార్యక్రమంపై సంబంధిత డీవోలు నిర్లక్ష్యం చూపకుండా సకాలంలో ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేయాలని తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య అన్నారు. కోవూరులోని గ్రామ సచివాలయాన్ని గురువారం ఆయన ఆకస్మికంగా పరిశీలన చేపట్టారు. ఇప్పటివరకు బీఎల్‌వోలు చేసిన పురోగతిపై వారితో ప్రత్యేకంగా సమీక్షించి పలు సూచనలు చేశారు. సకాలంలో ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేసేలా ప్రతి బీఎల్‌వో చొరవ తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ రమణయ్య, తదితరులు ఉన్నారు.

## జనసేన నిర్మాణ సారథుల ప్రక్రియ విజయవంతం కావాలి

**– కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆకాంక్ష**

**– ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్**



**కోవూరు, జూలై 2, ప్రభాతవార్త :** కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిని జనసేన పార్టీ నిర్మాణ సారథుల సమాచార సేకరణ కమిటీ నెల్లూరు పార్లమెంట్ అబ్జర్వర్‌గా నియమితులైన నర్సాపురం జనసేన ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. జూన్ 29 నుంచి రాష్ట్రవ్యాప్తంగా 25 పార్లమెంట్ నియోజకవర్గాల్లో జనసేన పార్టీ నిర్మాణ సారథుల సమాచార సేకరణ కమిటీలు పని చేస్తున్నాయి. ఈ సందర్భంగా బొమ్మిడి నాయకర్ నెల్లూరులో పర్యటిస్తున్నారు. పంచాయతీ స్థాయి నుంచి పార్లమెంట్ స్థాయి వరకు జనసేన పార్టీ బాధ్యతలతో పాటు, వివిధ అనుబంధ విభాగాల్లో సేవలందించాలనే ఆసక్తి ఉన్న జనసేన సాధకులు, నాయకులు, జనసైనికులందరికీ ఈ ప్రక్రియలో భాగస్వామ్యమయ్యే అవకాశం కల్పిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా పారదర్శకంగా నిర్వహిస్తున్న జనసేన పార్టీ నిర్మాణ సారథుల సమాచార సేకరణ కమిటీ ప్రక్రియ విజయవంతం కావాలని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆకాంక్షించారు.

## వెంగమాంబ బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు పరిశీలిన



**దుత్తలూరు జూలై 2 ప్రభాతవార్త :** మండలంలోని నర్రవాడలో వెంగమాంబ బ్రహ్మోత్సవాలు ఏర్పాట్లకు సంబందించి తహసిల్దారు యనమల నాగరాజు ఆద్వర్యంలో అధికారులు ఏర్పాట్లు పరిశీలన చేశారు. ఉదయగిరి సిఐ వెంకట్రావ్, ఎంపిడిఒ మల్లికార్జున, విద్యుత్‌శాఖ ఏఈ వెంకటసుబ్బయ్యలతో ఏర్పాట్లుపై చర్చించారు. పార్కింగ్ ఎక్కడ ఎక్కడ ఏర్పాటు చేయాలి, విద్యుత్ సమస్యలు లేకుండా ఏలాంటి చర్యలు తీసుకోవాలి, మంచి నీరుకి ఏలాంటి ఏర్పాట్లు చేస్తున్నారు. బందోబస్తు ఏర్పాటుకు సంబందించి చర్చించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆలయ ప్రధాన వ్యవస్థాపక ధర్మకర్త వేమూరు ముసలయ్య, ఆలయ ఈవో ఆళ్ల శ్రీనివాస్‌రెడ్డి, దేవస్థానం సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## సోమిరెడ్డి సమక్షంలో టిడిపిలో చేరికల జోరు



**మనుబోలు జూలై 2 ప్రభాతవార్త :** మనుబోలు మండలం చెర్లోపల్లి గ్రామంలో ఎమ్మెల్యే సోమిరెడ్డి సమక్షంలో 25 కుటుంబాలు టిడిపిలో చేరాయి. ఈ సందర్బంగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఎమ్మెల్యే సోమిరెడ్డి మాట్లాడుతు సర్వేపల్లిలో టిడిపి మరింత బలోపేతం చేస్తున్నామన్నారు. నియోజకవర్గంలోని పార్టీని తిరుగులేని శక్తిగా నిలిపేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త కృషి చేయాలన్నారు. రాబోయే రోజుల్లో కూడా ప్రజలు కూటమితోనే ఉంటారని భరోసా వ్యక్తం చేశారు. పేదల పక్షాన ప్రజల పక్షాన ప్రజా సేవలో ఉండే పార్టీ కూటమి ప్రభుత్వం అన్నారు. ఈకార్యక్రమంలో మండల అద్యక్షులు పి రామకృష్ణయ్య, పొన్నూరు అశోక్, వేణుగోపాల్‌రెడ్డి, వర్తినేని మస్తాన్‌నాయుడు, మదురెడ్డి, ధనుంజయరెడ్డి, పెద్దఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఐ కార్యక్రమంలో ఓటు హక్కును సరిచేసుకోండి : మేకపాటి



**సీతారామపురం జూలై 2 ప్రభాతవార్త :** మండలంలోని బసినేని పల్లి గ్రామానికి చెందిన మండల యూత్ వైస్ ప్రెసిడెంట్ కళ్లూరి సునీల్‌రెడ్డి వివాహన వేడుకకు ఉదయగిరికి చెందిన వైసిపి ఇంచార్జి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి, యువనేత మేకపాటి అభినవ్‌రెడ్డి ముఖ్య అతిధులుగా హాజరై నూతన వధువువరులను ఆశీర్వదించారు. వారి దాంపత్య జీవితం సుఖ సంతోషాలతో ఉండాలని ఆశీర్వదించారు. అనంతరం నెమళ్ళదిన్నె పంచాయితీ పరిధిలోని సోంపల్లి గ్రామంలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పరిశీలిం చారు. ఎస్ఐఆర్ కార్యక్రమం ఓటర్ వివరాలనమోదు క్షేత్రసాయి పరిస్దితులపై సమీక్ష నిర్వహి ంచారు. అనంతరం మేకపాటి అభినవ్ రెడ్డి మాట్లాడుతు ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి ఓటర్ తమ వివరాలను తప్ప కుండా ఒకసారి పరిశీలించుకోవాలని అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా కార్యకర్తలు ప్రత్యేక శ్రద్వ వహించాలని సూచించారు. ఓటరు వివరాలలో ఏమైనా తప్పులు లేదా మార్పులు ఉంటే వెంటనే సరిచేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రతి బూత్‌లో ఎస్ఐ ఆర్ కార్యక్రమం పారదర్శ కంగా సమర్దవంతంగా పూర్తి అయ్యేలా అందరు సమన్వయంతో పనిచేయాలని పిలుపు నిచ్చారు. వైసిపి మండల కన్వీనర్ చింతంరెడ్డి సుబ్బారెడ్డి, బిట్–1 ఎంపిటిసి పాలగిరి అల్లూరురాజు, వైసిపి మండల ఉపాధ్యాక్షులు రామిశెట్టి తిరపతయ్య, యువనేత చింతంరెడ్డి లోకేష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయం సిబ్బందిపై సోమిరెడ్డిఫైర్



**మనుబోలు జూలై 2 ప్రభాతవార్త:** మండలంలోని సచివాలయం సిబ్బందిపై సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిఫైర్ అయ్యారు. వారంలో ఒకరోజు గిరిజనుల వద్దకు వెళ్ళి వారి సమస్యలను తీర్చాలన్నారు. గిరిజనులుప్రతి ఒక్కరికి ఆధార్ నమోదు చేయాలన్నారు. స్దానిక నాయకులు మండల నాయకులు అధికారులకు గిరిజనులను చూపించి వారికి ఒక వారంలో ఆదార్ నమోదు చేయాలన్నారు. స్దానిక నాయకులు , మండల నాయకులు అధికారులకు గిరిజనులను చూపించి వారికి ఒక వారంలో ఆదార్ నమోదు పూర్తి కావాలని టార్గెట్లు ఇవ్వాలని, అలా చేస్తే ఎందుకు కావు అని ప్రశ్నించారు. ప్రతి ఒక్క గిరిజన పిల్లవాడిని బడికి పంపించే బాద్యత తీసుకోవాలని అటు సచివాలయం సిబ్బందికి ఇటు స్దానిక నాయకులను ఆదేశించారు. గిరిజనుల ఆదార్ నమోదు కోసం ప్రత్యేక డ్రైవ్‌లు ఏర్పాటు చేసిన ఘతన తమ ప్రభుత్వానాదే అన్నారు.

## రాష్ట్రపతి ఉత్తర్వులు - 2025 అమలులో ఉద్యోగుల

### హక్కులకు పూర్తి రక్షణ కల్పించాలి

**– ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్**



**నెల్లూరు, జూలై 2, ప్రభాతవార్త – కలెక్టరేట్ :** రాష్ట్రపతి ఉత్తర్వులు (ప్రెసిడెన్షియల్ ఆర్డర్) –2025 అమలులో భాగంగా ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాల మేరకు, గురువారం కలెక్టరేట్లో గుర్తింపు పొందిన ఉద్యోగ సంఘ నాయకులతో సమావేశాన్ని ఏర్పాటు చేసినందుకు జిల్లా కలెక్టర్‌కి సంయుక్త కలెక్టర్‌కి ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ తరపున జిల్లా అధ్యక్షులు అల్లం పాటి పెంచలరెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియపరిచారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఏపిజెఏసి అమరావతి జిల్లా చైర్మన్ అల్లంపాటి పెంచలరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రపతి ఉత్తర్వులు –2025 అమలులో ఉద్యోగుల హక్కులు, సేవా ప్రయోజనాలు దెబ్బతినకుండా ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవలసిన ఈ దిగువ కనపరిచిన 13 అంశాలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. డిప్యూటీ తహసీల్దార్ కేడర్‌లో అప్డేటెడ్ ప్యానెల్స్ (2018–19 కాలం నుండి 2025– 2026) సిద్ధం చేయాలని కోరారు. రాష్ట్రపతి ఉత్తర్వులు (ప్రెసిడెన్షియల్ ఉత్తర్వులు) – 2025 అమలు కంటే ముందే రెవెన్యూ శాఖలో గత 7 సంవత్సరాలుగా (20182019 నుండి 20242025 వరకు) ప్యానెల్స్ పూర్తి స్థాయిలో తయారు చేసి ఇంటిగ్రేటెడ్ సీనియారిటీ లిస్టు సిద్ధం చెయ్యాలని, ఉద్యోగుల సేవా హక్కులకు సంపూర్ణ రక్షణ రాష్ట్రపతి ఉత్తర్వులు (ప్రెసిడెన్షియల్ ఆర్డర్) –2025 అమలు కారణంగా ఉద్యోగుల సీనియారిటీ, పదోన్నతులు, వేతనాలు, వార్షిక వేతన పెంపులు, పెన్షన్ తదితర సేవా ప్రయోజనాలకు ఎలాంటి నష్టం కలుగకుండా చూడాలని కోరారు. రాష్ట్రపతి ఉత్తర్వులు వలన, ఏ ఉద్యోగికీ అన్యాయం జరగకూడదని, సీనియారిటీ పరిరక్షణ, పదోన్నతులకు రక్షణ, ఉద్యోగుల అభీష్టాలకు (ఆప్షన్స్) ప్రాధాన్యం ఇచ్చి కేటాయింపులు పారదర్శకంగా జరగాలని, ప్రత్యేక పరిస్థితుల్లో ఉన్న ప్రత్యేక కేటగిరీ ఉద్యోగులకు ప్రత్యేక ప్రాధాన్యత, అభ్యంతరాలు తెలియజేసేందుకు తగిన గడువు, ఫిర్యాదులు, అప్పీళ్ల పరిష్కారం, శాఖల వారీ అమలు, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ నిష్పత్తి పరిరక్షణ, తహశీల్దార్ కేడర్ వరకు జోనల్ కేడర్‌గా కొనసాగించాలని, హెల్ప్ డెస్క్ ఏర్పాటు ఈ అంశాల పై పలు గుర్తింపు పొందిన ఉద్యోగ సంఘాల నాయకులతో సమావేశాన్ని నిర్వహించిన రెవెన్యూ అధికారి వి. విజయ్ కుమార్‌కి, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్‌కి, కలెక్టరేట్ ఏ సెక్షన్ సూపర్నెంట్ డానియల్ పీటర్ రావు ప్రత్యేక కృతజ్ఞతలు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారికి ఇవ్వబడిన మెమొరండంపై వారు సానుకూలంగా స్పందించి ఇందులోని అంశాలను జిల్లా కలెక్టర్ వారితో చర్చించి ఉద్యోగుల ప్రయోజనాలకు భంగం కలగకుండా రాష్ట్రపతి ఉత్తర్వులు –2025 అమలు చేసే దిశగా తగిన చర్యలు తీసుకుంటామని, అవసరమైన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపిస్తామని తెలియజేశారనీ ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు అల్లంపాటి పెంచలరెడ్డి పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.

## ఉదయగిరిలో పదాధికారుల సమావేశం



**ఉదయగిరి, జూలై 2, ప్రభాతవార్త :** ఉదయగిరి మండలం బీజేపీ మండల పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షురాలు పి.విజయలక్ష్మి అధ్యక్ష తన మండల పదాధికారుల సమావేశం రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు ప్రతి నెల మొదటి వారంలో మండల అధికారులు సమావేశం జరుపబడును ఈ సమావేశంలో సర్ మీద విస్తృతంగా పార్టీని బూత్ లెవల్లో గ్రామ స్థాయిలో పార్టీని బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. జులై 6న డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి ప్రతి నెల ఆఖరి ఆదివారం మన్ కీ బాత్ అందరూ చురుగ్గా పాల్గొనాలని ముఖ్యంగా 20 సంవత్సరాలకు ఓ సారి వచ్చే సర్ కార్యక్రమం 18 సంవత్సరాల పైబడిన యువతీ, యువకులందరూ కూడా ఆయా సచివాలయంలో ఓటర్లుగా నమోదు పక్రియ పూర్తి చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## మర్రిపాడులో యానాది నాయుడు కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి ఆనం



**మర్రిపాడు, జులై2, ప్రభాతవార్త:** మర్రిపాడు గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు, గ్రామ ప్రముఖులు యానాది నాయుడు ఇటీవల అకాల మరణం చెందడంతో గురువారం రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి మండల కేంద్రమైన మర్రిపాడులోని వారి నివాసానికి వెళ్ళి యానాదినాయుడు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులు, ఆత్మకూరు ఎఎంసి చైర్మెన్ జనార్ధన్‌నాయుడు లు యానాది నాయుడు కుటుంబ సభ్యులను పరామర్శించి తన సానుభూతి తెలిపారు.

## డ్రైవర్ రమణయ్య సేవలు అభినందనీయం

**– డిప్యూటీ డైరెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి**



**నెల్లూరు, జూలై 2, ప్రభాతవార్త – కలెక్టరేట్ :** జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖలో డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన వేముల రమణయ్య సేవలు అభినందనీయమని డిప్యూటీ డైరెక్టర్ పి. వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం నెల్లూరులోని డిఐపిఆర్‌వో కార్యాలయంలో డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన రమణ య్యకు ఆత్మీయ అభినందన సభ ఆ శాఖ డిప్యూ టీ 2డెరెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిఐపిఆర్‌వో కార్యాలయ అధికారులు, సిబ్బంది రమణయ్య పనితీరును ప్రశంసించారు. డిప్యూటీ 2డెరెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ 30 సంవత్సరాలపాటు డ్రైవర్‌గా రమణయ్య అంకితభావం, నిజాయితీతో పనిచేశారని కొనియాడారు. ఉద్యోగంలో చేరినప్పటి నుంచి ఆఫీస్ వాహనాన్ని సొంత వాహనంగా చూసుకున్నారని, తోటి సిబ్బంది అందరితో ఆప్యాయంగా మెలిగారని రమణయ్య సేవలను ప్రశంసించారు. అనంతరం రమణయ్య దంపతులను డిడి వేణుగోపాల్ రెడ్డి, కార్యాలయ సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పిఆర్‌వో రవికుమార్, ఏవి ఎస్ శివరాం ప్రసాద్, పిఆర్‌వో వినోద్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ షేక్ నాయబ్, జూనియర్ అకౌంటెంట్ భవాని, రికార్డు అసిస్టెంట్ శోభన్ బాబు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రామతీర్థం శ్రీ రామలింగేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించాలి



**నెల్లూరు, జూలై 2, ప్రభాతవార్త :** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా విడవలూరు మండలం రామతీర్థం గ్రామంలో వెలసిన శ్రీ కామాక్షిదేవి సమేత శ్రీ రామలింగేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలను భక్తిశ్రద్ధలతో, వైభవంగా, ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆదేశించారు. ఈ నెల 6వ తేదీ నుంచి 14వ తేదీ వరకు జరగనున్న బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై నెల్లూరులోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఆలయ కమిటీ సభ్యులు, అధికారులు, నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా కోవూరు నియోజకవర్గంలో నిర్వహిస్తున్న ప్రతి కార్యక్రమంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు కల్పిస్తూ, సామాన్యులకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. కోవూరు నియోజకవర్గంలో జొన్నవాడ శ్రీ కామాక్షి అమ్మవారి ఆలయం, చాముండేశ్వరి అమ్మవారి ఆలయం, రామతీర్థం శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయం వంటి విశిష్టమైన దేవాలయాలు ఉండటం ఈ ప్రాంత ప్రజల అదృష్టమని పేర్కొన్నారు. బ్రహ్మోత్సవాలు జులై 6న శేషవాహన సేవతో ప్రారంభమవుతాయని, అనంతరం 7న చిలుక వాహనం, 8న హంస వాహనం, 9న పులివాహనం, 10న రావణ సేవ, 11న నంది సేవ, 12న రథోత్సవం, 13న కళ్యాణోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. 14వ తేదీన తీర్థవారి (సముద్రస్నానం), రాత్రి తెప్పోత్సవంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని వెల్లడించారు. ఉత్సవాల నిర్వహణలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ముందుగానే సమన్వయంతో ప్రణాళికలు రూపొందించి, శాస్త్రోక్తంగా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ముఖ్యంగా సముద్ర తీర ప్రాంతం కావడంతో భక్తుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని పోలీసు శాఖకు ఆదేశించారు. ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక దర్శనాల కోసం క్యూలైన్లు ఏర్పాటు చేయడంతో పాటు దేవస్థానంలో నిరంతర తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ, ఇతర మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ శాఖ అధికారులు ఉత్సవాల సమయంలో ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా అందించడంతో పాటు, విద్యుత్ తీగలు లేదా ఇతర సాంకేతిక సమస్యలు తలెత్తకుండా సిబ్బందిని ఎల్లప్పుడూ ఆలయ పరిసరాల్లో అందుబాటులో ఉంచాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు, స్థానిక నాయకులు సమన్వయంతో పనిచేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఆదేశించారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షులు హరి రెడ్డి, నాయకులు బెజవాడ వంశీరెడ్డి, అడపాల శ్రీధర్ రెడ్డి, అచ్యుత్ రెడ్డి, పాశం శ్రీహరి రెడ్డి, ఆవుల వాసు, ఆలయ చైర్మన్ అత్తిరాల సురేష్ కృష్ణ, కమిటీ సభ్యులు తాతా రమేష్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఈఐఎల్ కార్మికులకు అండగా ఉంటా



**నెల్లూరు, జూలై 2, ప్రభాతవార్త – వైద్యం :** ఎస్ఈఐఎల్ కార్మికులకు అండగా ఉంటామని, ప్రతి కార్మికుడికి నెలకు రూ. 4 వేలకు పైగా ప్రయోజనం అందేలా యాజమాన్యాన్ని ఒప్పించామని ఎమ్మెల్యే సోమిరెడ్డి వెల్లడించారు. గురువారం నెల్లూరు వేదాయపాళెం కార్యాలయంలో సర్వేపల్లి శాసనస భ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని కార్మికులు కలిసి ధన్యవాదాలు తెలియజేసారు. ఇటీవల వేతనాలు పెంచాలని నిరసనకు దిగినప్పుడు సోమిరెడ్డి స్వయంగా రంగంలోకి దిగి సమస్యలు పరిష్కరించినందుకు కార్మిక కుటుంబాలు సంతోషం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సోమిరెడ్డి మాట్లాడుతూ 2600 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థం కలిగిన ఎస్ఈఐఎల్ కంపెనీని ఒమెన్ దేశస్తులు నిర్వహిస్తున్నారు. ఇది పూర్తిగా విదేశీ పెట్టుబడులతో కంపెనీ నిర్వహించబడుతున్నదని, కనీస వేతనాలు పెంచాలని ఇటీవల కార్మికులు నిరసనకు దిగారు. నిరసన కార్యక్రమాలు మొదలైన కొద్ది రోజుల తర్వాత ఇరుపక్షాలతో నేను చర్చలు జరిపి అటు ఎస్ఈఐఎల్ కంపెనీ యాజమాన్యాన్ని, ఇటు కార్మికులను ఒప్పించి పలు సమస్యలకు పరిష్కారం తెచ్చామన్నారు. అందులో భాగంగా రోజుకు రూ.50 అటెండెన్స్ అలవెన్స్ చెల్లించేందుకు కంపెనీ అంగీకరించిందన్నారు. హార్డ్ షిప్ అలవెన్స్‌గా నెలకు రూ. 500 మంజూరు చేయించామన్నారు. ట్రాన్స్ పోర్టు అలవెన్సుగా ఇచ్చే రూ.500ను సొంత వాహనాల్లో వచ్చే వారికి కచ్చితంగా ఇచ్చేలా ఒప్పించామన్నారు. ఇప్పటి వరకు ఏడాదికి ఒకసారి ఇస్తున్న బోనస్‌ను ఏ నెలకు ఆ నెలకు ఇచ్చేలా కంపెనీ సమ్మతించిందన్నారు. లీవ్ ఎన్ క్యాష్ మెంట్ ప్రయోజనం ప్రతి నెలా రూ.970 ఇచ్చేలా చర్యలు చేపట్టామని, నెలకు రూ.4 వేలకు పైగా అదనంగా కార్మికులకు వచ్చేలా కంపెనీని ఒప్పించడంలో సక్సెస్ అయ్యామన్నారు. ప్రతి కార్మికుడికి ఈఎస్ఐ కార్డు అందించేలా చర్యలు చేపట్టడంతో పాటు ప్రతి నెలా పేస్లిప్ జారీ చేస్తారు. కాంట్రాక్టర్ల ద్వారా ప్రతి ప్రయోజనం కార్మికులకు అందేలా కంపెనీ రెగ్యులర్ ఉద్యోగులు కొందరు పర్యవేక్షిస్తారన్నారు. త్వరలో రాష్ట్ర ప్రభుత్వమే కనీస వేతనాలు పెంచేలా ఉత్తర్వులు తీసుకురాబోతోందని, కనీస వేతనాలు ఎంత పెరిగితే అంత కార్మికులకు లబ్ధి చేకూరుతుందన్నారు. 22 రోజుల సమ్మె కాలానికి కూడా జీతం అందేలా కూడా యాజమాన్యాన్ని ఒప్పించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## మహిళల సాధికారతకు అందరు కృషి చేయాలి

**– అందరూ టీం వర్క్ చేసి మంచి ఫలితాలను తీసుకొని రావాలి – సెర్ప్ సీఈఓ వాకాటి కరుణ ఆధ్వర్యంలో డీఆర్డీఏ సిబ్బందికి సమీక్షా సమావేశం**



**నెల్లూరు, జూలై 2, ప్రభాతవార్త – కలెక్టరేట్ :** సెర్ప్ ముఖ్య కార్యనిర్వాహక అధికారి వాకాటి కరుణ ఆధ్వర్యంలో గురువారం నెల్లూరు జిల్లా జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ కార్యాలయంలోని డిస్ట్రిక్ట్ ప్రాజెక్టు మేనేజర్‌లకు, అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్లకు, కమ్యూనిటీ కోఆర్డినేటర్లకులకు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సమీక్షా సమావేశం నిర్వహించబడింది. సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ వి. నాగరాజా కుమారి ప్రారంభోపన్యాసం చేస్తూ, జిల్లాలో అమలవుతున్న వివిధ కార్యక్రమాల పురోగతిని వివరించదమైనది, ఈ సందర్భంగా సెర్ప్ సీఈఓ వాకాటి కరుణ మాట్లాడుతూ ఏసిఎల్‌పి కార్యక్రమం ద్వారా గ్రామీణ మహిళా పారిశ్రామికవేత్తలను గుర్తించి, వారికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి, ఉన్నతి, సిఐఎఫ్ వంటి రుణాలను సద్వినియోగం చేసుకోవాలసింధిగా తద్వారా, ఆర్థికంగా భలోపేతం కావాలని మార్కెటింగ్ అవకాశాలు కల్పించి ఆర్థికంగా సాధికారత సాధించేలా చర్యలు చేపట్టాలని సిబ్బందికి ఆదేశించారు. అలాగే మన డబ్బులు మన లెక్కలు కార్యక్రమాన్ని సమర్ధవంతంగా అమలు చేస్తు, సీఐఎఫ్ రుణాలను సభ్యులకు సమర్ధవంతంగా పంపిణీ చేసి, 100 శాతం రికవరీ సాధించిన నెల్లూరు జిల్లా డీఆర్డీఏ సిబ్బందిని ఆమె అభినందించారు. ఫుడ్ బాస్కెట్ అమలు అవుతున్న కావలి, దగదర్తి మండలాలలో జరుగుతున్న విధానంను అడిగి తెలుసుకొని, ఈ మండలాలలో 5 గ్రామసంఘాలో ప్రకృతి వ్యవసాయ పద్దతులలో పండించిన వినియోగవస్తువులను ప్రతి సభ్యురాలికి అందించేలా చర్యలు తీసుకోవాలని తెలియచేసినారు. డీఆర్డీఏ నెల్లూరు సిబ్బందిని ప్రత్యేకంగా ప్రశంసిస్తూ బ్యాంకు లింకేజ్ కార్యక్రమంలో మొదటి లక్ష్యంతో కలిపి రెండవ త్రైమాసికంలో పూర్తిచేయాలని సీఈఓ ఆదేశించారు. అదేవిధంగా స్త్రీనిధి రుణాల వసూళ్లను రికవరీ యాప్ ద్వారా 100 శాతం పూర్తి చేయడంతో పాటు, మహిళా పారిశ్రామికవేత్తలకు స్త్రీనిధి ద్వారా అదనంగా రూ.2 లక్షల వరకు ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకుని, వాటిపై కూడా 100 శాతం రికవరీ సాధించాలని సూచించారు.

**– ఎన్‌టిఆర్ భరోసా పింఛన్ల పంపిణీకి రాష్ట్రంలో 3వ స్థానం.** ఎన్.టి.ఆర్ భరోసా పింఛన్ల పంపిణీకి సంభంధించి నెల్లూరు జిల్లా 91 శాతం పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ సాధించి రాష్ట్రంలో 3వ స్థానం వచ్చినది అని తెలియచేస్తూ, పొదుపు సంఘాల పనితీరు, ప్రగతికి సంభంధించి కూడా పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ ఐవిఆర్ఎస్ కాల్స్ ద్వారా దీళిదీతి సిబ్బంది పనీతిరుపై ప్రజల నుండి అభిప్రాయాలు సేకరించ బడును అని తెలియచేయడమైనది. శ్రీనిధి చెల్లింపులను రికవరీ యాప్ ద్వారా 100 చేయాలనీ, మహిళా పారిశ్రామికవేత్తలకు 2 లక్షల రూపాయలు శ్రీనిధి నుండి అదనపు లబ్ది చేకూరే విధంగా చేసి 100 శాతం రికవరీ చేయవలెనని సూసించడం జరిగింది. సెర్ప్ సిఈఓ వాకాటి కరుణ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రాజెక్ట్ ప్రాధాన్యత అంశాలను సిబ్బంది అందరూ టీం వర్క్ చేసి మంచి పలితాలను తీసుకొని రావాలని మహిళల సాధికారతకు అందరు కృషి చేయాలని తెలియచేసారు. ఈ సమావేశంలో జిల్లా డీఆర్డీఏ ఎపీడి, అందరూ డిపియంలు, స్త్రీనిధి సిబ్బంది, ఏపీఎంలు, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రశేఖరయ్య మృతదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే కోటంరెడ్డి,ఎంఎల్‌సి బీదా




**సంగం జులై 2 ప్రభాతవార్త :** సంగం మండలం జంగాలకండ్రిక గ్రామంలో మాజీ జడ్‌పిటిసి,టిడిపి సీనియర్‌నాయకులు గంగపట్నం చంద్రశేఖరయ్య మృతిపై నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీదర్‌రెడ్డి,ఎంఎల్‌సి బీదా రవిచంద్ర సంతాప తెలియజేశారు. ఈ సందర్భంగా వారు చంద్రశేఖరయ్యతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. చంద్రశేఖరయ్య పార్థివ దేహాన్ని పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో కర్నాటి రవీంద్రరెడ్డి, ' సంగం సొసైటీ అద్యక్షులు గుండ్లపల్లి శ్రీనివాస్‌యాదవ్ పలువురు టిడిపినాయకులు ఉన్నారు.

# వీబీ- జీ రామ్- జీ పథకంతో గ్రామీణాభివృద్ధికి కొత్త దశ

– రైతు, కూలీల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం



**చేజర్ల, జులై 2, ప్రభాతవార్త :** వికసిత్ భారత్ గ్యారంటీ పర్ రోజ్ గార్ అజీవికా మిషన్ జాతీయ పథకం కార్యక్రమం గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేసేలా రూపొందించబడిందని రైతులకు, వ్యవసాయ కూలీలకు ఎంతో మేలు జరుగుతుందని ఎంపీడీవో అమర్ తెలిపారు. ఈ సందర్భంగా చేజర్ల, మడపల్లి గ్రామాలలో వీబీజీరామ్‌జీ జాతీయ పథకాన్ని గురువారం ఎంపీడీవో అమర్ కూటమి నేతలతో కలిసి పథకాన్ని ప్రారంభించారు. అనంతరం కూటమి నాయకులు మాట్లాడుతూ వీబీ- జీ రామ్- జీ జాతీయ పథకం వల్ల గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, రైతుల సంక్షేమం, కూలీలకు మెరుగైన ఉపాధి అవకాశాలే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా అమలులోకి వచ్చిన వీబీ- జీ రామ్- జీ కార్యక్రమం గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేసేలా రూపొందించబడిందని తెలిపారు. గతంతో పోలిస్తే ఉపాధి హామీ పని దినాలను 100 రోజుల నుంచి 125 రోజులకు పెంచడం వల్ల పేద కుటుంబాలకు అదనపు ఉపాధి లభిస్తుందని తెలిపారు. వ్యవసాయ పనులకు ఆటంకం కలగకుండా విత్తనాలు నాటే, పంట కోత వంటి కీలక వ్యవసాయ కాలాల్లో 60 రోజుల పాటు ఉపాధి పనులకు విరామం కల్పించడం రైతులకు ఎంతో మేలు చేస్తుందని వివరించారు. దీని వల్ల వ్యవసాయానికి అవసరమైన కూలీల కొరత తగ్గి రైతులకు ఉపశమనం లభిస్తుందని తెలియజేశారు. ఉపాధి కూలీలకు సకాలంలో వేతనాలు అందేలా వారానికోసారి లేదా గరిష్టంగా 15 రోజుల్లోపు చెల్లింపులు జరిగే విధానం అమలు చేయడం, ఆలస్యం అయితే నష్టపరిహారం చెల్లించే నిబంధనను తీసుకురావడం కూలీల పట్ల ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. నీటి భద్రత, గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి జీవనోపాధి కల్పించే ఆస్తుల నిర్మాణం, వాతావరణ మార్పులను తట్టుకునే పనులకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా గ్రామీణ ప్రాంతాలను సుస్థిర అభివృద్ధి దిశగా తీసుకెళ్తున్నామని తెలిపారు. అలాగే శ్రామికుల హాజరులో పారదర్శకత కోసం ముఖ ఆధారిత హాజరు విధానాన్ని తప్పనిసరిగా చేయడం వల్ల అక్రమాలకు అడ్డుకట్ట పడుతుందని తెలియజేశారు. రైతు సంక్షేమం కూలీల భద్రత గ్రామీణాభివృద్ధి అనే మూడు లక్ష్యాలతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. సంక్షేమంతో పాటు పారదర్శక పాలన అందించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు షేక్ సిరాజుద్దిన్, సొసైటీ అధ్యక్షుడు బూదల్ల వీర రాఘవరెడ్డి, ఎంపీపీ తూమాటి విజయభాస్కర్‌రెడ్డి, రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరక్టర్ బత్తల కృష్ణయ్య, మాజీ ఎంపీపీ రావి పెంచల్‌రెడ్డి, రావి లక్ష్మీ నర్సా రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు గుండాల విజయభాస్కర్‌రెడ్డి, ఎస్సీ సెల్ నాయకుడు సోమవరపు హజరత్తయ్య అధికారులు పాల్గొన్నారు.

# ఉదయగిరిలో తూనికలు, కొలతల శాఖ తనిఖీలు జరిమానాలు



**ఉదయగిరి, జులై 2, ప్రభాతవార్త :** ఉదయగిరి పట్టణంలో కావలికి చెందిన తూనికలు, కొలతల శాఖ అధికారి ఎస్‌కే మోహిన్ తన సిబ్బందితో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పలు వ్యాపార సంస్థల్లో తూనికలు, కొలతల పరికరాలను పరిశీలించగా కొన్ని చోట్ల నిబంధనల ఉల్లంఘటనలు, తేడాలు గుర్తించారు. నిబంధనలు పాటించని దుకాణాల యజమానులకు జరిమానాలు విధించారు. వినియోగదారులను మోసం చేసే వారికి కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తూ, అన్ని వ్యాపారులు ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని అధికారులు సూచించారు. అలా పాటించని వారికి కఠిన చర్యలు తప్పవని అన్నారు. వినియోగదారుల హక్కులను కాపాడేందుకు ఈ తనిఖీలు నిర్వహిస్తున్నామని తనిఖీ అధికారులు తెలిపారు. ఇక మీదట ప్రతి నెల తూనికలు కొలతల శాఖ అధికారులు తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు.

# ఎంపి బిఎంఆర్ జన్మదినం సందర్బంగా పేదలకు అన్నదానం



**కావలి, జులై 2 ప్రభాతవార్త :** రాజ్యసభ సభ్యులు డాక్టర్ బీదా మస్తాన్‌రావు యాదవ్ జన్మదినం సందర్భంగా కావలి మాజీ మున్సిపల్ ఛైర్మెన్ నగళ్ళ శ్రీనివాస కిరణ్ ఆధ్వర్యంలో గురువారం సంయుక్త సేవా సంస్థచే పట్టణంలోని పెంకుల ప్యాక్టరీ, చెరువుకట్ట గిరిజన కాలనీలోని కేక్‌కట్ చేసి విందుభోజనం ఏర్పాటు చేయం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కావలి ఏఎంసి మాజీ ఛైర్మెన్ దేవరాల సుబ్రమణ్యం యాదవ్ పాల్గొని మాట్లాడారు. బడుగు బలహీవన వర్గాల ఆశాజ్యోతి రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన్‌రావు యాదవ్ జన్మదినం సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మెన్ నగళ్ళ శ్రీనివాస కిరణ్ సంయుక్త సేవాసంస్థ ద్వారా పేదలకు అన్నదానం చేయడం సంతోషంగా ఉందని అభినందించారు. పేదల మధ్య జన్మదినం జరుపుకోవడం బిఎంఆర్‌కు ఎంతో ఇష్టమని కొనియాడారు. అనంతరం మాజీ మున్సిపల్ ఛైర్మెన్ మాట్లాడుతూ బీదా మస్తాన్‌రావు జన్మదిన సందర్భంగా పేదలకు అన్నదానం చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో బట్లగుంట శ్రీహరినాయుడు, గుండ్లపల్లి రమణయ్య, జనిగర్ల మనోహర్, జెనిగర్ల మధు, నక్క క్రిష్ణ, సమాధి క్రిష్ణ, తలమంచి రవి, మద్దిబోయిన మాధవ, పోకల వినోద్, దండి బోయిన శ్రీను, సంస్థ వ్యవస్తాపక అధ్యక్షులు సురేంద్ర, బిఎంఆర్ అభిమానులు పాల్గొన్నారు.

# వివాహిత అనుమానస్పద మృతి



**గూడూరు, జులై 2, ప్రభాతవార్త :** గూడూరు పట్టణంలోని వాలయా నందపురంలో వివాహిత అనుమానాస్పదంగా మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. గూడూరు ఒకటవ పట్టణ ఎస్ఐ మనోజ్ కుమార్ కథనం మేరకు వాలయ నంద పురం కి చెందిన గోపి దేశీ పార్వతీ (36) అనుమానాస్పదంగా మృతి చెందిందన్నారు. మృతిరాలికి భర్త, ఇద్దరు పిల్లలు ఉన్నారన్నారు. పిల్లలు ప్రొస్పెరో పాఠశాలలో చదువుతు న్నారన్నారు. అనుమానాస్పదంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# క్రీసిటి భూములను పరిశీలన



**కోట,జులా 2 ప్రభాతవార్త :** కోట మండలం కొత్తపట్నం పంచాయతీ పరిధిలోని క్రీసిటి భూములను గురువారం అధికారులు పరిశీలించారు. ప్రభుత్వ చీఫ్ సెక్రటీరి యువరాజు, ఈజెడ్ఎం. ఏపీఐఐసీ,నెల్లూరు, తిరుపతి జిల్లాల అధికారులు ఆభూములకు సంబంధించిన రికార్డులను నిశితంగా పరిశీలించారు. ఆభూములు వివరాలను కోట మండల తహిసీల్దార్, కె.జయజయరావు వివరించారు. వారు వెంట గూడూరు ఆర్డీఒ అరుణకుమారి ఉన్నారు.

# సర్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి ఆర్డీఒ అరుణ కుమారి



**కోట,జులై 2 ప్రభాతవార్త :**ప్రత్యేక ఓటరు సవరణ జాబితా (ఎస్ఐఆర్ సర్)ను పారదర్శంగా సమర్దవంతంగా నిర్వహించాలని, గూడూరు ఆర్డీఒ అరుణ కుమారి పేర్కొన్నారు.మండల పరిధిలోని చెందోడు,కొత్తపాళెం గ్రామల్లోని పోలింగ్ కేంద్రాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు.బీఎల్ఓలు ఎస్ఐఆర్ ఫారాల్లో తప్పులు లేకుండా నమోదు చేయాలని సూచించారు. ఆన్‌లైన్‌లో నమోదు చేసే సమయంలో క్షణంగా పరిశీలిన తర్వాతే అప్‌లోడ్ చేయాలన్నారు. ఆమె వవెంట తహిసీల్దార్. కె.జయజయరావు, ఉన్నారు.

# బీసీవై పార్టీ జిల్లా కమిటీల సభ్యుల నియామకం

**నెల్లూరు క్రైమ్, జులై 2, ప్రభాతవార్త :** భారత చైతన్య యువజన పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంస్థాగతంగా బలోపేతం అవుతోంది. పార్టీ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ ఆదేశాలు, ఆమోదంతో పార్టీ రాజ్యాంగం, లక్ష్యాలు, నియమావళికి అనుగుణంగా నెల్లూరు జిల్లాలో వివిధ కీలక పదవులకు నియామకాలు జరిగాయి. పార్టీ సిద్ధాంతాలను, లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యతతో జిల్లాలోని వివిధ నియోజకవర్గ స్థాయిల్లో కమిటీలను జిల్లా కన్వీనర్ బుధవరపు బాలాజీ ప్రకటించారు. జిల్లా కో కన్వీనర్‌గా గోసు హజరతయ్య, జిల్లా విద్యార్థి విభాగం కో కన్వీనర్‌గా బొలిగర్ల పవన్, జిల్లా లీగల్ సెల్ కన్వీనర్‌గా దొడ్డ శ్రీహరి యాదవ్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్‌గా రాచకట్ల నాగ్ తేజ, కావలి నియోజకవర్గ కన్వీనర్‌గా సమాది రామ ప్రసాద్ యాదవ్, కోవూరు నియోజకవర్గ కన్వీనర్‌గా గుమ్మడి ఉదయ్ కిరణ్, కావలి నియోజకవర్గ కో కన్వీనర్‌గా చినిగ మధు వంశీ, కావలి నియోజకవర్గ యూత్ కన్వీనర్‌గా పిన్నిబోయిన రామ కృష్ణ, కావలి నియోజకవర్గ యూత్ కో కన్వీనర్‌గా యంగల కిరణ్ కుమార్‌లను నియ మించినట్లు జిల్లా కన్వీనర్ తెలిపారు. ఈ నియామకాలతో పార్టీని గ్రామస్థాయి వరకు బలోపేతం చేసి, యువతను, విద్యార్థులను కలుపుకుంటూ ముందుకు సాగేందుకు బిసివైపి సిద్ధమైందని పార్టీ వర్గాలు తెలిపాయి.

# రాష్ట్ర కౌన్సిల్ మెంబర్‌గా మహమ్మద్ రఫీ నియామకం



**నెల్లూరు, జులై 2, ప్రభాతవార్త వైద్యం :** ఆంధ్ర ప్రదేశ్ హెల్త్ కేర్ ప్రొఫెషన్స్ కౌన్సిల్, హెల్త్, మెడికల్, ఫ్యామిలీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ రాష్ట్ర కౌన్సిల్ నెంబర్‌గా షేక్ మహమ్మద్ రఫీని నియమించడం జరిగిందని గురువారం బి. సుమైల తెలియజేశారు. గురువారం విజయవాడ ఆంధ్ర ప్రదేశ్ అలైడ్, హెల్త్ కేర్ ప్రొఫెషనల్ కౌన్సిల్ కార్యాలయంలో సెక్రెటరీ సుమైలని రఫీ కలిసి జాయినింగ్ ఆర్డర్ తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు నెల్లూరు జిల్లా వైద్య విభాగం నాయకులు డాక్టర్ షేక్ సిరాజ్ ఈ సందర్భంగా షేక్ మహమ్మద్ రఫీ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో నాకు ఈ పదవి వచ్చేందుకు సహకరించిన నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి, నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షులు బీద రవిచంద్రకి, కాబోయే శాసనసభ్యులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

# పేదరిక నిర్మూలన లక్ష్యం



**వింజమూరు, జులై 2, ప్రభాతవార్త:** గ్రామీణ పేదరిక నిర్మూలన, జీవన ఉపాధి భద్రత లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వికసిత్ భారత్ హామీ ఉపాధి జీవనోపాధి మిషన్ గ్రామీణ పథకం ద్వారా పేదరికం తగ్గి గ్రామీణ ఆదాయం పెరుగుతుందని మండల పరిషత్ అధ్యక్షురాలు వనిపెంట హైమావతి పేర్కొన్నారు. గురువారం మండల అభివృద్ధి అధికారి శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక పంచాయతీ పరిధిలోని కోకవారిపాలెం గ్రామంలో వికసిత్ భారత్ హామీ ఉపాధి పథకాన్ని మండల స్థాయి అధికారులు, స్థానిక నేతలతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గూడా నర్సా రెడ్డి, సహకార సంఘం అధ్యక్షుడు చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, సీనియర్ నాయకులు వనిపెంట వెంకట సుబ్బారెడ్డి తదితర నేతలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వికసిత్ భారత్ హామీ ఉపాధి పథకం గ్రామీణ పేదరిక నిర్మూలన, జీవనోపాధి భద్రత లక్ష్యంగా ఉపయోగపడుతుందన్నారు. ఇప్పటి వరకు అమల్లో ఉన్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నేటి నుండి వికసిత్ భారత్ హామీ ఉపాధి జీవనోపాధి మిషన్ గ్రామీణ పథకంగా మారిందన్నారు. దాంతో కూలీలకు 125 రోజులు ఉపాధి భరోసా ఉంటుందన్నారు. గతంలో వంద రోజులు మాత్రమే ఏడాదికి ఉండేదని, ప్రస్తుతం 125 రోజులు అంటే 25 రోజులు అదనంగా పని దొరుకుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వికసిత్ భారత్ కలలను సాకారం చేసే దిశగా ఈ పథకం అడుగులు వేస్తుందన్నారు. అవినీతికి తావు లేకుండా పేదల ఇంటికి నేరుగా ఉపాధి, ఆదాయం చేరుతుందన్నారు.ఈసందర్భంగా మండల అభివృద్ధి అధికారి మాట్లాడుతూ ఈ పథకం కేవలం కూలీల పథకం కాదని, ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు జీవం పోసే పథకం అన్నారు. ప్రతి రూపాయి ఖర్చులెక్కలోఉంటుందన్నారు. ప్రతి గ్రామ పంచాయతీ స్థాయి నుంచే ప్రణాళికలు తయారవుతాయని పేర్కొన్నారు. ముఖ్యంగా పథకంలో పారదర్శకత, జవాబుదారీతనం ఉంటుందన్నారు. ముఖ గుర్తింపు స్మార్టు పని కార్డు ద్వారా కూలీల వేతనం నేరుగా బ్యాంకు ఖాతాలో జమ అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప మండల అభివృద్ధి అధికారి కె. రామారావు, మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు అంబటి ఈశ్వర్ రెడ్డి, సహకార సంఘం మాజీ డైరెక్టర్ కర్ణం శ్రీనివాసలు నాయుడు, ఎన్నుపల్లి పెంచలరావు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ సిబ్బంది, కూలీలు, ఇతర పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సామర్థం పెంపే లక్ష్యం



**వింజమూరు, జులై 2, ప్రభాతవార్త:** జిల్లా విద్యాశాఖ అధికారుల ఆదేశాల మేరకు, వింజమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గంగవరపు వీరరాఘవులు విద్యాశాఖ అధికారుల మార్గదర్శనంలో మండలంలోని పాఠశాలల్లో ప్రతిరోజు ఒక పాఠశాలను సందర్శించి తనిఖీలు నిర్వహిస్తున్నారు. గురువారం సుజాత నగర్లోని ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ప్రధానోపాధ్యాయుడు వీరరాఘవులుపాఠశాలకు చేరుకుని విద్యార్థులతో కలిసి ప్రార్థనలో పాల్గొన్నారు. అనంతరం తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించారు. వారి చదువు, ఆటలు, అభిరుచుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పాఠశాలలను పరిశీలించడం జరిగిందన్నారు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంపుదల కోసం తీసుకోవాల్సిన చర్యలు, విద్యార్థులలోని సామర్థ్య స్థాయిని మెరుగుపరచడం, బోధనా పద్ధతులపై తన సూచనలు, సలహాలు అందించారు. ఉపాధ్యాయులు చిన్నారుల పట్ల ఆప్యాయంగా ఉండాలని, ప్రతి విద్యార్థి వ్యక్తిగత ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలని సూచించారు. తల్లిదండ్రులను కలిసి పిల్లలను బడికి పంపేలా అవగాహన కల్పించాలని కోరారు. పాఠశాలలో అన్ని సౌకర్యాలు కల్పించి, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు అందరూ కృషి చేయాలని, అప్పుడే పాఠశాల స్థాయి పెరిగి మండలంలో ఆదర్శంగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మనోజ ఎస్ కె షంషీద్, విద్యా సముదాయ సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఏఎస్‌పేటలో విబిజి రాంజీ పనులకు శ్రీకారం



**అనుమసముద్రంపేట, జులై 2, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం మహాత్మాగాంధీజాతీయ గ్రామీణ ఉపాది హామీ పథకం ( ఎంజిఎన్ ఆర్ఇజిఎస్) స్థానంలో ప్రవేశ పెట్టిన వికసిత్‌భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్ గ్రామీణ విబిజి రాంజీ చట్టం జులై 1నుంచి దేశవ్యాప్తంగా అమలులోకి వచ్చిన నేపథ్యంలో ఏఎస్‌పేట మండలం కేంద్రంలో గురువారం ఈ పథకం కింద పనులను ప్రారంభించారు. మండల అభివృద్ధి అధికారి పి.ప్రసన్నకుమారి ఆధ్వర్యంలో కెజిబివి ప్రాంగణంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు స్థిరమైన జీవనోపాధి కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ నూతనచట్టాన్ని అమల్లోకి తీసుకువచ్చిందన్నారు. విబిజి రాంజీ పథకంకకింద ప్రతి అర్హత గల గ్రామీణ కుటుంబానికి సంవత్సరానికి 125రోజుల ఉపాదిహామీ కల్పిస్తున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా కనీసవేతనం రోజుకు 300రూపాయలుగా నిర్ణయించగా ఆంధ్రప్రదేశ్‌లో రోజువారీ వేతనం 312రూపాయలుగా అమలులో ఉందన్నారు. అలాగే జాతీయ సగటువేతనం గతంలో 298.80రూపాయలుగా ఉండగా ప్రస్తుతం 327.40రూపాయలకు పెరిగిందని, ప్రమాద భీమా సదుపాయాన్ని 2లక్షలకు పెంచినట్లు వివరించారు.ఈ పథకం ద్వారా గ్రామాల్లో ఉపాది అవకాశాలు పెరగడంతోపాటు స్థిరమైన అభివృద్ధికి దోహదపడుతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్య అతిథిగా టిడిపి మైనార్టీ నాయకులు షేక్ జిలానీబాషా హాజరయ్యారు. విబిజి రాంజీ ఎపిఒ శ్రీనివాసులు, ఫీల్డ్ అసిస్టెంట్ మస్తాన్, టిడిపి నాయకులు, ఉపాదిహామీ కూలీలు పాల్గొన్నారు.

# వైభవంగా తీర్థవాది.. ఘనంగా పల్లకి సేవ




**కోవూరు, జులై 2 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న కామాక్షి సమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో బ్రహ్మోత్స వాల్లో భాగంగా గురువారం అశ్వ వాహన సేవలో స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా వేకువజామున స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు విశ్వనాధం సుబ్బరామయ్య ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో తీర్థవాది, త్రిశూల స్నానం కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా మాడిశెట్టి మల్లికార్జున దంపతులు, కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణ అధికారి ప్రసాద్, రుత్వికులు సుబ్బయ్య స్వామి, వంశీ స్వామి,నందకిషోర్ స్వామి, నాగరాజు స్వామి, భక్తులు ఉన్నారు.

# బడుగు బలహీన వర్గాల భూముల అవకతవకలపై దృష్టి సారించాలి



**ఆత్మకూరు, జులై2,ప్రభాతవార్త:** ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ అధికారి బి.పావని ని గురువారం జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు శేషం సుదర్శన్ కలిసి పలు సమస్యలపై అర్జీలు అందజేశారు. ఈ సందర్భంగా సుదర్శన్ మాట్లాడుతూ ఆత్మకూరు డివిజన్ పరిధిలో ఉన్న చిన్న,సన్నకారు రైతులు, బడుగుబలహీన వర్గాల కు చెందిన భూములకు సంబంధించిన అవకతవకలపై ప్రత్యేక దృష్టి పెట్టి పురోగతిని సాధించాలన్నారు. డివిజన్ పరిధిలోని అన్ని ప్రవేటు పాఠశాలలు, ప్రవేటు జూనియర్ కళాశాలలు ఫీజుల విషయంలో ప్రభుత్వ నిబంధనలమేరకు విద్యాసంస్థల యాజమాన్యాలు తల్లిదండ్రుల వద్ద తీసుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. మండలాల్లో ప్రతినెల చివరి వారంలో జరిగే పౌరహక్కుల దినోత్సవ కార్యక్రమాలు సరిగా నిర్వహించడం లేదని అన్ని మండల తహసిల్దార్లకు పౌరహక్కుల దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు.

# పల్లెల్లో పేదలకు గృహ యోగం

**కోట, జులై 2 ప్రభాతవార్త :** పల్లెల్లో పేదలకు కూటమి ప్రభుత్వం ఇళ్ల మంజూరుకు సంకల్పించింది. ఇప్పటివరకు పట్టణాల్లో గృహాలు మంజూరు చేసినా గ్రామాల్లో సర్వేలతో సరిపెట్టారు. ఎట్టకేలకు పల్లెల్లో సొంత స్థలాలు ఉన్న పేదలకు యూనిట్ విలువ రూ.2.39 లక్షలతో కేంద్ర ప్రభుత్వ సహకారంతో త్వరలో గృహాలు మంజూరు చేయనున్నారు. ప్రధానమంత్రి అవాజ్ యోజన 2.0 కింద ఇళ్ల మంజూరు కానున్నాయి. గత నవంబర్, డిసెంబర్, ఈ ఏడాది జనవరిలో జిల్లా వ్యాప్తంగా డిమాండ్ సర్వే నిర్వహించారు. కోట మండలంలో 1915 గృహాలకు ఆన్‌లైన్‌లో లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకోగా, అందులో 1860 గృహాలను గుర్తించినట్లు కోట మండల గృహ నిర్మాణ శాఖ ఏఇ భాస్కర్‌రావు తెలిపారు. మరో వారంరోజుల్లో గ్రామసభలు ఏర్పాటు చేసి ఇళ్ల మంజూరు చేస్తామని ఏఇ భాస్కర్‌రావు చెప్పారు.

# ఉపాధిహామీ చట్టాన్ని పునరుద్దరించాలి



**కావలి, జులై 2 ప్రభాతవార్త :** ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్దరించి కొత్త చట్టం విబిజిరాంజీ చట్టాన్ని రద్దు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మాల్యాద్రి తెలిపారు. ఈసందర్భంగా ఆయన ఆధ్వర్యంలో గురువారం జలదంకి తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపి అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. వ్యవసారంగం సంక్షభంలో కూరుకుపోయిందని గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఆదాయం కంటే ఖర్చులు పెరిగిపోయి అప్పులు పాలవుతున్నారని తెలిపారు. కూలీలకు మంచినీరు, మజ్జిగ సౌకర్యం కల్పించాలన్నారు. 30రోజులు పనిచేసిన వారికి పనిముట్లు, మెడికల్ కిట్లు ఇవ్వాలని తెలిపారు. ప్రమాదంలో మరణిస్తే రూ.10లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు. కుటుంబానికి 200రోజులు పని దినాలును కల్పించి 600రుపాయల రోజువారి వేతనం ఇవ్వాలన్నారు. పాత బాకియలు పెండింగ్ వేతనాలు ఇప్పించాలన్నారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకురాలు టి.లక్ష్మీకుమారి, ఎం.కొటేశ్వరి, బి.భారతి, టి.సునీత, కె.తిరుపతమ్మ, బి.మాలకొండమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రేపు విడవలూరులో గ్రామసభ



**విడవలూరు, జులై 2 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వన్ మంత్-వన్ విలేజ్-ఫోర్ విజిట్స్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం విడవలూరు గ్రామ సచివాలయంలో గ్రామసభ నిర్వహించనున్నట్లు స్థానిక తహశీల్దార్ ఏ. లక్ష్మీ ప్రసన్న గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ ప్రజలు భూ, రెవెన్యూ, సంక్షేమ పథకాలు, పౌర సేవలు తదితర అంశాలకు సంబంధించిన సమస్యలు, అర్జీలతో గ్రామసభకు హాజరుకావాలని ఆమె కోరారు. అందిన వినతులను సంబంధిత శాఖల ద్వారా పరిశీలించి, నిబంధనల మేరకు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

# నెల్లూరు పార్లమెంటు పరిశీలకుడికి కావలిలో ఘన స్వాగతం



**కావలి, జులై 2 ప్రభాతవార్త :** జనసేన నిర్మాణ సారదులు సమాచార సేకరణ కమిటీ నెల్లూరు పార్లమెంటు పరిశీలకుడు నరసాపురం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బొమ్మిడి నారాయణ నాయకర్ గురువారం కావలి పట్టణానికి విచ్చేసిన సందర్భంగా, జనసేన నాయకుడు సిద్దు ఆధ్వర్యంలో స్థానిక ఇందిరా గాంధీ విగ్రహం సెంటర్ వద్ద బారీ గజమాలతో ఘన స్వాగతంపలికి సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సిద్దు మాట్లాడుతూ జనసేన పార్టీ ఆవిర్బావం నుంచి గ్రామ గ్రామాన తిరుగుతూ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్ళడం జరిగిందన్నారు. ఎన్నికల సమయంలో పార్టీ అభ్యర్థుల విజయానికి నిరంతరం కృషిచేయడం, యువతను మరియు కార్యకర్తలను పార్టీ వైపు ఆకర్షిస్తూ పార్టీ బలోపేతానికి సేవలు అందించిన విషయాలను పరిశీలకుడు బొమ్మిడి నారాయణనాయకర్‌కు వివరించారు. పార్టీ కోసం ఎలాంటి పదవులు ఆశించకుండా పనిచేసిన తీరును కొనియాడుతూ సిద్దూను ప్రత్యేకంగా అభినందించారు. నిజాయితీగా పార్టీ కోసం శ్రమిస్తున్న ప్రతి కార్యకర్తకు సముచిత స్తానం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతిస్వామి, సురేంద్రనాయుడు, నాయబ్, హరిచ్చంద్రరెడ్డి, మల్లి, మనోజ్, తేజ, గణేష్, చిన్నా, సాయి మాలకొండయ్య, ప్రవీన్, చంటి రమేష్, రామక్రిష్ణ, హరీష్ జోషి తదితర జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 5న జిల్లా స్విమ్మింగ్ జట్ల ఎంపికలు

**నెల్లూరు,జులై2 ప్రభాతవార్త-విద్య :** తమ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 5 ఆదివారం ఉదయం 9 గంటల నుండి నగరంలోని స్థానిక ఏసీసుబ్బారెడ్డి స్విమ్మింగ్ పూల్‌లో జిల్లా స్థాయి స్విమ్మింగ్ జట్ల ఎంపికలను నిర్వహించటం జరుగుతుందని జిల్లా స్విమ్మింగ్ పూల్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు కే.సనత్‌కుమార్, సుంకర మధులు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ఎంపికల్లో విజేతలైన వారు ఈనెల 18,19 లేదీల్లో వైజాగ్‌లో జరిగే 11వ సబ్‌జూనియర్, జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ రాష్ట్రస్థాయి ఆక్వాటిక్ చాంఫియన్‌షిప్ పోటీల్లో పాల్గొంటారన్నారు. మరిన్ని వివరాలకు 9440275339 కు కాల్ చేయ్యాలని వారు కోరారు.

# భారీస్థాయిలో అన్నప్రసాద వితరణ



**కోవూరు, జులై 2 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న కామాక్షి సమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో బ్రహ్మోత్స వాల్లో భాగంగా గురువారం మధ్యాహ్నం పెద్దఎత్తున అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని వైభవంగా చేపట్టారు. ఉభయకర్తలుగా మాడిశెట్టి మల్లికార్జునరావు దంపతులు, కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు పాల్గొన్నారు.

# వీజీబీ రాంజీ పథకాన్ని వెంటనే రద్దు చేయాలి




**కోవూరు, జులై 2 ప్రభాతవార్త :** పేదల పొట్ట కొట్టే వీబీజీ రాంజీ పథకాన్ని ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని సీపీఎం ఉపాధ్యక్షుడు మోహన్‌రావు పేర్కొన్నారు. కోవూరులోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట గురువారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2005లో ప్రవేశపెట్టిన ఎన్ఆర్ఈజీఎస్ పథకం పేదల ఆకలిని కొంతమేర తీర్చిందన్నారు. అప్పట్లో ప్రవేశపెట్టిన ఈ పథకం గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదలకు ఎంతో ఉపయోగపడిందన్నారు. వ్యవసాయ కూలీలలో ఆత్మ స్థైర్యాన్ని నింపిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కూలీల రేటు పెరగడానికి ఈ పథకం దోహదపడిందన్నారు. ప్రస్తుతం ప్రధానమంత్రి మోదీ తెచ్చిన ఈ పథకం వలన పనులకు గ్యారెంటీ లేక వలసలు పట్టాల్సిన దుస్థితి ఏర్పడుతుందన్నారు. జియోట్యాగ్‌తో ప్రవేశపెట్టిన ఈ ఫొటోల కార్యక్రమాన్ని పూర్తిగా రద్దు చేయాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచించి తిరిగి పాత పథకాన్ని ప్రవేశపెట్టేలా చొరవ తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నేతలు బుజ్జయ్య, విజయ్‌కుమార్, పెద్దబ్బయ్య, సురేష్ హరి, యస్థాని, రమేష్, గోవర్ధన్, జానకి రామయ్య, తదితరులు ఉన్నారు.

## ఘనంగా ఎంపి బీద మస్తాన్‌రావు జన్మదిన వేడుకలు




**కావలి, జులై 2 ప్రభాతవార్త :** రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు యాదవ్ జన్మదినం సందర్భంగా గోళ్ళ మురళి ఆధ్వర్యంలో పట్టణంలోని రామ్మూర్తిపేటలో ఉన్న శ్రీషిరిడి సాయిబాబా మందిరంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించి కేక్‌కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బాబా 1500మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అన్న క్యాంటిన్‌లో మూడుపూటల భోజనం వసతి పేదలకు కల్పించారు. ఈ సందర్బంగా గోళ్ళ మురళి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఆరాధ్యదైవం మస్తాన్‌రావు యాదవ్ జన్మదిన వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉంద న్నారు. బిఎంఆర్ చారిటబుల్ ట్రస్టు ద్వారా ఉచిత మెగా కంటి వైద్యశిబిరాలు, ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం సంతోషంగా ఉన్నారు. పేదలు, రోగుల కోసం కరోనా సమయంలో, లాక్‌డౌన్ సమయంలో ఉపాది కోల్పోయిన వారికి నిత్యవసర సరుకులు, రూ. 2.5కోట్లతో ఆక్సిజన్ సిలిండర్లు అందించారని కొనియాడారు. ఇలా ఒకటికాదు, ఎన్నో సేవా కార్యక్రమాలు చేసిన మస్తాన్‌రావుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి మాజీ ఛైర్మెన్ దేవరాల సుబ్రమణ్యం, ఏఎంసి ఛైర్మెన్ పోతుగంటి అలేఖ్య, మాజీ మున్సిపల్ ఛైర్మెన్ నగళ్ళ శ్రీనివాస కిరణ్, పోట్లూరి శ్రీనివాసులు, శ్రీహరినాయుడు,. శ్రీకాంత్, జనిగర్ల మనోహర్, గాధంశెట్టి వేణుగోపాల్, పాదర్తి నాగరాజు, ఉప్పాల శ్రీనివాసులు, సుధాకర్, బాష, బిఎంఆర్ అభిమానులు పాల్గొన్నారు.

## వీబీ జీ రాంజీ పథకం ప్రారంభం



**కోవూరు, జూలై 2 ప్రభాతవార్త :** కోవూరు మండలం చెర్లోపాలెం గ్రామ పంచాయతీలో గురువారం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వీబీ జీ రాంజీ పథకాన్ని ఎంపీడీవో శ్రీహరిరెడ్డి ఆధ్వర్యంలో ఎంపీటీసీ సభ్యుడు సునీల్‌రెడ్డి టెంకాయ కొట్టి పూజా కార్యక్రమాలతో పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రస్తుతం సవరించిన ఈ పథకానికి కూలీలకు పనిదినాలు 125 రోజులకు పొడిగించడం జరిగిందన్నారు. దీనికి తోడు ఈ పథకం ద్వారా సిమెంట్ రోడ్లు, డ్రైన్లు, కాలువల మరమ్మతులు చేసుకునేందుకు అవకాశం కూడా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం 60 శాతం రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులతో ఈ పథకం ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ సాధిక్, లబ్దిదారులు ఉన్నారు.

## సబ్ స్టేషన్ ఆధునీకరణ పనులను పరిశీలించిన జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి



**నెల్లూరు, జూలై 2, ప్రభాతవార్త – వైద్యం** నెల్లూరు రూరల్ పరిధిలోని 33/11 కేవీ హరనాథపురం స బ్‌స్టేషన్ ఆధునీకరణ పనులను గురువారం జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ కె.రాఘు వేంద్రం, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సంయుక్తంగా ప్రారంభించారు. హరనాథపురం 33/11 కేవీ సబ్‌స్టేషన్ పరిధిలో సుమారు 17,800 మంది వినియోగదారులకు విద్యుత్ సరఫరా అందుతోంది. ప్రస్తుతం సబ్‌స్టేషన్‌లో 1/8 ఎంవిఏ, 1/5.0 ఎంవిఏ సామర్థంతో పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు పనిచేస్తుండగా, పెరుగుతున్న విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని 5.0 ఎంవిఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ను 8.0 ఎంవిఏకు అప్‌గ్రేడ్ చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ఆధునీకరణ పనులకు సుమారు రూ.1 కోటి 45 లక్షలు వ్యయం చేయనున్నారు. ఈపనులు పూర్తయిన అనంతరం హరనాథపురం, ఆకుతోట, పార్థసారథి నగర్, యూకో నగర్, డి.ఎస్.కె గార్డెన్, పినాకిని నగర్, ఆదిత్య నగర్, మిట్టపాలెం, బలిజపాలెం ప్రాంతాల ప్రజలకు మరింత నాణ్యమైన, స్థిరమైన, నిరంతరాయ మైన విద్యుత్ సరఫరా అందించబడుతుందని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.శ్రీధర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి.వి. లక్ష్మీనారాయణ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు సునీల్, అశోక్, సుప్రియ,అసిస్టెంట్ ఇంజనీర్ గోపాలకృష్ణ, లక్ష్మి,విజయ్,జూనియర్ ఇంజనీర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## సినిమా షూటింగ్‌ను తలపిస్తున్న చంద్రబాబు పర్యటన

### - మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఎద్దేవా



**నెల్లూరు, జూలై 2, ప్రభాతవార్త – వైద్యం:** ఎస్పీఎస్ ఆర్ నెల్లూరు జిల్లాలో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన సినిమా షూటింగ్‌ను తలపిస్తోందని నెల్లూరు జిల్లా వైయస్సార్సీపీ అధ్యక్షులు మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఎద్దేవా చేశారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాకు ముఖ్య మంత్రి వస్తున్నాడంటే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించడం జరు గుతుందని, కానీ దానికి భిన్నంగా సీఎం చంద్రబాబు నెల్లూరు పర్యటన సాగిందన్నారు. రెండేళ్ల చంద్రబాబు పాలన చూస్తే పనుల కన్నా పబ్లిసిటీలు, ఈవెంట్‌లకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. ప్రజా సమస్యల పరి ష్కారం కన్నా కెమెరాల ముందు నటనలే ఎక్కువైపోయాయన్నారు. ప్రతినెలా ఒకటో తేదీ పింఛన్ల పంపిణీ పేరుతో ఒక గ్రామాన్ని ఎంపిక చేసుకుని రావడం, ఆ గ్రామంలో సెలెక్ట్ చేసుకున్న కుటుంబాన్ని కలిసి ఐదారు కెమెరాల ముందు తన నట విశ్వరూపం చూపిస్తాడని ఆరోపించారు. గతంలో కూడా చంద్రబాబు ఒకసారి నెల్లూరు జిల్లాకు వచ్చి మంట లేకుండా గ్యాస్ మీద వంట చేసి పోయాడని అవహేళన చేశారు. పింఛన్ల పంపిణీ కోసం వస్తున్న చంద్రబాబు రెండేళ్లలో ఒక్క కొత్త పింఛన్ ఇవ్వలేదు సరికదా, వైయస్సార్సీపీ ప్రభుత్వం హయాంలో ఇచ్చిన 6 లక్షల పింఛన్లకు కోత పెట్టేశాడన్నారు. సూపర్ సిక్స్ సూపర్ సెవెన్ హామీలు అమలవుతాయా లేదా అని ప్రజలు అడుగుతున్నారని తెలిపారు. ఒక కుటుంబానికి ఒక ఆటో ఇచ్చి పోతే, మిగతా లక్షలాది కుటుంబాలను కూడా ఆదుకున్నట్టేనా? అని ప్రశ్నించారు. జగన్‌ని తిట్టే రాజకీయాలు చేసే నాయకుడొద్దని,మాకు న్యాయం చేసే నాయకుడు కావాలని ప్రజలు కోరుకుంటున్నారని గుర్తు చేశారు. సమస్యలు పరిష్కరించే ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. చంద్రబాబు లాంటి ఈవెంట్ మేనేజర్‌ని కాదుని, పింఛన్లు పంపిణీ చేయడం అంటే ఒక కుటుంబం ముందు కెమెరాలు పెట్టి నటించడం కాదన్నారు. షూటింగ్‌లు, సెట్టింగ్‌లు, ఈవెంట్లు, డ్రామాలతో ప్రజా సమస్యలు పరిష్కారం కావు అని వ్యంగోక్తులు విసిరారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియపై జేసీ ఆకస్మిక తనిఖీలు

### - తహశీల్దార్ కార్యాలయంలో సమీక్ష..
### - ఊటుకూరు, విడవలూరు సచివాలయాల్లో రికార్డుల పరిశీలన



**విడవలూరు, జూలై 2 ప్రభాతవార్త:** ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ మొగలి వెంకటేశ్వర్లు అధి కారులను ఆదేశించారు. గురువారం ఆయన విడవలూరు తహశీల్దార్ కార్యాలయంలో సం బంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిని పరిశీలిం చారు. ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, స్వీకర ణ, నమోదు ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని, అర్హులైన ప్రతి ఓటరు జాబితాలో చోటు దక్కేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బీఎల్వోలు, సూపర్వైజర్లు సమన్వయంతో పనిచేసి ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు.అనంతరం ఊటుకూరు, విడవలూరు గ్రామ సచివాలయాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వ హించారు. సచివాలయ సిబ్బంది హాజరు, పనితీరు, సమయపాలనను పరిశీలించడంతో పాటు సంబంధిత రికార్డులను తనిఖీ చేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిపై బీఎల్వోలు, సూపర్వైజర్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలు అందజేయడం, నింపిన ఫారాలను సకాలంలో స్వీకరించడం, వివరాలను నిబంధనల మేరకు నమోదు చేయడం వంటి అంశాల్లో నిర్లక్ష్యానికి తావులేకుండా పనిచేయాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఎస్ఐఆర్ ప్రక్రియను పార దర్శకంగా, సమర్థవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఆర్వో చంద్రలీల, స్థానిక తహశీల్దార్ ఏ. లక్ష్మీ ప్రసన్న, ఎంపీడీవో నగేష్ కుమారి, ఆర్ఐ అబ్దుల్ సలాం, వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వరస్వామిని దర్శించుకొన్న ఎమ్మెల్యే



**కావలి, జులై 2 ప్రభాతవార్త :** పట్టణంలోని బృందావనం హౌసింగ్ కాలనీలో ఉన్న శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం నిర్మించి 12ఏళ్ళు పూర్తియిన సందర్భంగా కుంభాబిషేక మహోత్సవాలు అత్యంత భక్తి శ్రద్దలతో జరిగాయి. ఈ కార్యక్రమం చివరిరోజు కావడంతో గురువారం ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి, కుడా ఛైర్మెన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి తటపర్తి రమేష్‌లు పాల్గొన్నారు. వీరికి ఆలయ నిర్వాహకులు శ్రీరాం మాల్యాద్రి జీవి, బచ్చు వీరాస్వామి ఏడుకొండలు, రమణయ్య, అర్చకులు ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికి శాలువాలతో ఘనంగా సత్కరించి ప్రత్యేక పూఐజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## పొన్నమాను ఉత్సవంలో ఆత్మారామస్వామి వారు



**సంగం జులై 2 ప్రభాతవార్త** సంగం మండలం అన్నారెడ్డిపాళెం గ్రామంలో జరుగుతున్న సీతాలక్ష్మణ సమేత ఆత్మారా మస్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా పొన్నమానుసేవ ఉత్సవం వేడుకగా జరిగింది. స్వామి వారు కృష్ణావతరంలో పొన్నమాను ఉత్సవంలో భక్తులకు దర్శనమిచ్చారు. గ్రామో త్స వంలో భక్తులు స్వామి వారిని దర్శించుకొని పరవశించారు. భక్తులకు పెద్దఎత్తున ప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమానికి ఉభయకర్తలుగా కీర్తిశేషులు చెవ్వల శీనయ్య కుమారులు, చెవల రాధయ్య కుమారులు, బైనబోయిన రమణయ్య, కీర్తి శేషులు బైన బోయిన శ్రీనివాసులు, జీనిగల గోపాలయ్య, బైనబోయిన రాజగోపాల్ వ్యవహరించారు. ఈకార్యక్రమంలో కోలటం కోలహలంగా ఉన్నింది. మేళతాళాల మధ్య స్వామి వారి ఉత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.

## బీసీ సెల్ అధ్యక్షుడిగా రావుల వెంకటేశ్వర్లు



**చిల్లకూరు, జూలై 2, ప్రభాతవార్త** మండలంలోని వేళ్ళపాలెం గ్రామ పంచాయతీలోని కాకువారిపాలెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచి రావుల వెంకటేశ్వర్లుని గురువారం గూడూరు శాసనసభ్యులు పాశం సునీల్ కుమార్ మరియు ప్రముఖ పారిశ్రామికవేత తానంకి నానాజీ, మండల అధ్యక్షులు దువ్వూరు రాజశేఖర్ రెడ్డి సమక్షంలో గూడూరు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులుగా ప్రకటించడం జరిగింది దీంతో చిల్లకూరు మండలం బిసి నాయకులు హర్షద్వానాల మధ్య ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో దువ్వూరు రాజశేఖర్ రెడ్డి, ఒడూరు సత్యనారాయణ రెడ్డి, చకర యశ్వంత్, కోట సతీష్, మేకల కుమారు, అన్న మునిశేఖర్, ఒబాయి శివకుమార్, గుండా లీలావతి, అరిపినేటి భాస్కర్, చిట్టేటి శ్రీనివాసులు(కీరవాణి), త్రివిక్రమ్, భూపతి తదితరులు పాల్గొన్నారు.



## కూటమి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### - అధికారులు, నాయకులకు సూచించిన ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్



**చిల్లకూరు, జూలై 2, ప్రభాతవార్త** కూటమి ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి పథకాలను అధికారులు, నాయకులు పేద ప్రజల్లోకి తీసుకెళ్ళి వారికి అవగాహన కలిగించాలని ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ సూచించారు. బుధనం గ్రామంలో నిర్వహించిన వికసిత్ భారత్ జి రామ్ జి 125 రోజుల గ్రామీణ ఉపాధి పథకాన్ని ఆయన నాయకులతో కలిసి ప్రారంభించారు. చిల్లకూరు మండలం బుధనంలో ఉపాధి హామీ పథకం పేరును వికసిత్ భారత్ జి రామ్ జీగా మార్చిన సందర్భంగా ఆ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ టిడిపి సీనియర్ నాయకులు తానంకి నానాజీతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 100 రోజుల పని దినాన్ని 125 రోజులకు పెంచి పేదల జీవితాల్లో వెలుగులు నింపిందని అన్నారు. ఉపాధి హామీ పథకం పేరు మార్పును ప్రతి ఒక్కరికి తెలియజేయాల్సిన అవసరం ఉద్యోగులపై ఉందని, ప్రధానమంత్రి మోడీ చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌ల కృషితోనే ఇది సాధ్యమైందని అన్నారు. టిడిపి పేదల పార్టీ అని అమరావతికి మావిగన్ పోటీ అని జగన్ చెప్పడం హాస్యాస్పదం అని అన్నారు. ఐదేళ్ల రాష్ట్రానికి రాజధాని లేకుండా పరిపాలించిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని ఎద్దేవా చేశారు. అనంతరం నూతనంగా గూడూరు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు రావుల వెంకటేశ్వర్లను అధికారికంగా ప్రకటించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దువ్వూరు రాజశేఖర్ రెడ్డి, సీఏ సూరనేని రామచంద్ర రావు, సూరనేని సుమిత్రా దేవిగుండాలు లీలావతి అన్నం మునిశేఖర్, కోట సతీష్ యాదవ్, చిల్లకూరు పిఎస్సిఎస్ అధ్యక్షులు కొండా రామచంద్ర రెడ్డి, యశ్వంత్, ఒడూరు సత్యనారాయణ రెడ్డి, కీరవాణి, మేకల కుమార్, అరిపినేటి భాస్కర్, త్రివిక్రమ్, చెంచు కృష్ణయ్య, ఏపీఓ గిరి వెంకట్రావు, సుబ్రహ్మణ్యం, వేణుగోపాలు, రాజా, తదితరులు పాల్గొన్నారు.

## సిసిరోడ్లు, డ్రైన్ నిర్మాణ పనులను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్



**కావలి, జులై 2 ప్రభాతవార్త :** స్థానిక 9వ వార్డులోని పాత శివాలయం వద్ద నుండి పోలేరమ్మ గుడి వరకు రూ.45లక్షలతో ఎంపి నిధులతో జరుగుతున్న సిసిరోడ్డు, డ్రైన్ల నిర్మాణాలను గురువారం కావలి ము న్సిపల్ కమిషనర్ శ్రావన్‌కుమార్ పరిశీ లించారు. అనంతరం ఆయన మాట్లాడు తూ పాత శివాలయం నుంచి పోలేరమ్మ గుడి వరకు నిర్మాణ పనులు జరుగుతు న్నందున వాహనదారులు ఆ దారిన కాకుండా ప్రత్నామ్నాయ మార్గాల్లో వెళ్ళాలని తెలిపారు. నిర్మాణ పనులను పరిశీలించి పనులు నాణ్యతగా జరగాలని కాంట్రాక్టర్లకు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఈఈ పి.సాయిరం, వర్క్‌ఇన్స్‌పెక్టర్ హరినారాయణ, సచివాలయ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా కమిషనర్ స్థానిక జనతాపేట సౌత్, వైకుంఠపురంలోని పోలింగ్ స్టేషన్లులో జరుగుతున్న పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఓటర్లజాబితా సవరణ ప్రక్రియను వేగవంతం చేయాలని బిఎల్ఓ, మున్సిపల్ అధికారులను ఆదేశించారు.

## ఘనంగా మనవి రవిచంద్ర జన్మదిన వేడుకలు



**కావలి, జులై 2 ప్రభాతవార్త :** టిడిపి సీనియర్ నాయకులు మన్నవ రవిచంద్ర జన్మదిన వేడుకలు మానస సెంటర్ వద్ద ఉన్న టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ మలిశెట్టి వెంకటేశ్వర్లు కార్యాలయం వద్ద అబిమానుల మధ్య ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్‌కట్ చేసి తినిపించుకొని శుభాకాంక్షలు తెలిపారు. 22వ వార్డు మాజీ కౌన్సిలర్, వార్డు ఇన్‌చార్జ్ కుందుర్తి కిరణ్‌కుమార్, 36వ వార్డు మాజీ మాజీ కౌన్సిలర్ కూరపాటి శ్రీనివాసులు, తెలుగు యువత అధ్యక్షులు కావేటి శివకుమార్, టిడిపి సీనియర్ నాయకులు వెంకటేశ్వరరావు, కొండలరావు సుభాని, నాగూర్ షరీఫ్, జంపాని మునలయ్య, పట్నం శివ, కుంచాల ప్రేమ్‌కుమార్, మనోహర్, సుల్తాన్‌బాష, పోకల వినోద్,తదితరులు పాల్గొన్నారు.

## వీపీఆర్ నేత్ర ప్రజలకు ఎంతో ఉపయోగకరం



**కోవూరు, జూలై 2 ప్రభాతవార్త :** వీపీఆర్ ఫౌండేషన్ అధినేత పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి దంపతులు ప్రత్యేకంగా చొరవ తీసుకుని వీపీఆర్ నేత్ర సేవలు ఏర్పాటు చేయడం ప్రజలకు ఎంతో ఉపయోగకరం అని సొసైటీ చైర్మన్ నాగారెడ్డి శ్యామ్‌సుందర్‌రెడ్డి అన్నారు. కోవూరులోని చెర్లోపాలెం గ్రామంలో గురువారం వీపీఆర్ నేత్ర కంటి వైద్య వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ వేలాది రూపాయలు ఖర్చు చేసే కంటి పరీక్షలు, ఆపరేషన్లు, కంటి అద్దాలను ఉచితంగా అందజేసేలా వీపీఆర్ ఫౌండేషన్ చొరవ తీసుకోవడం ఇతరులకు స్ఫూర్తిదాయకమన్నారు. ఇప్పటికే వేమిరెడ్డి దంపతులు ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టి జిల్లా ప్రజల హృదయాల్లో నిలిచిపోయారన్నారు. అనంతరం అవసరమైన వారికి కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మల్లికార్జున రావు, తదితరులు ఉన్నారు.




## గ్రామీణ పేదలకు వీబీ-జీ రామ్-జీ పథకంతో ఉపాధి భరోసా

### - కోవూరు నియోజకవర్గంలో 18,929 కుటుంబాలకు రూ.17.51 కోట్ల ప్రయోజనం : ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి వెల్లడి



**కొడవలూరు, జూలై 2 ప్రభాతవార్త:** గ్రామీణ పేద కుటుంబాలకు స్థిరమైన ఉపాధి, ఆదాయ భద్రత కల్పించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వికసిత్ భారత్-గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆ జీవిక మిషన్-గ్రామీణ్ (వీబీ-జీ రామ్-జీ) పథకం గ్రామీణ జీవనో పాధికి వరంగా నిలుస్తుందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. గురువారం కొడవలూరు మండలం రామన్నపాళెం పంచాయతీలో నిర్వహించిన పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. వీబీ- జీ రామ్- జీ పథకంతో జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్లో ప్రారంభం కావడం రాష్ట్రానికి గౌరవకరమని తెలిపారు. తిరుపతి జిల్లా ఓబులవారిపల్లె మండలం ముక్కవారిపల్లి గ్రామంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పథకాన్ని ప్రారంభించినట్లు చెప్పారు. గ్రామాల్లో ఉపాధి అవకాశాల పెంపు, పేద కుటుంబాలకు జీవనోపాధి భద్రత, మౌలిక సదుపాయాల అభివృద్ధి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమే ఈ పథకం ప్రధాన లక్ష్యమని వివరించారు. వ్యవసాయ పనులకు అంతరాయం కలగకుండా పంట నాట్లు, కోతల సమయంలో 60 రోజుల పని విరామం కల్పిస్తూ, గ్రామీణ పేదలకు ఏడాదికి 125 రోజుల ఉపాధి కల్పించేలా పథకాన్ని రూపొందించినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఉపాధి హామీ కార్మికులకు రోజువారీ కూలీని రూ.312గా నిర్ణయించి గతంతో పోలిస్తే రూ.5 పెంచినట్లు చెప్పారు. కొత్త గ్రామీణ రోజ్‌గార్ గ్యారంటీ కార్డులు జారీ అయ్యే వరకు ప్రస్తుతం ఉన్న ఈకేవైసీ ఎంజీఎన్ఆర్ఈజీఏ జాబ్ కార్డులే చెల్లుబాటవుతాయని, జాబ్ కార్డులు లేని కార్మికులు గ్రామ పంచాయతీలో నమోదు చేసుకుంటే సరిపోతుందని తెలిపారు. రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గత రెండేళ్లలో కేంద్రం నుంచి రూ.14 లక్షల కోట్ల విలువైన నిధులు లభించాయని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని అన్నారు

**- రూ.17.51 కోట్ల ప్రయోజనం** పథకం కింద చేపట్టిన పనులకు 15 రోజుల్లోపు వేతనాలు చెల్లిస్తారని తెలిపారు. పథకం వ్యయంలో కేంద్ర ప్రభుత్వం 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం భరిస్తాయని చెప్పారు. దేశవ్యాప్తంగా ఈ పథకం అమలుకు ఏటా రూ.1,51,282 కోట్లు వ్యయం చేయనున్నట్లు, గత ఏడాదితో పోలిస్తే అదనంగా రూ.17 వేల కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు.

**- కోవూరు నియోజకవర్గంలో** ఏడాదికి 18,929 కుటుంబాలకు సుమారు రూ.17.51 కోట్ల ప్రయోజనం అందనున్నట్లు తెలిపారు. బుచ్చిరెడ్డిపాళెం మండలంలో 3,156 కుటుంబాలకు రూ.2.78 కోట్లు, కోవూరు మండలంలో 3,074 కుటుంబాలకు రూ.2.72 కోట్లు, ఇందుకూరుపేట మండలంలో 4,426 కుటుంబాలకు రూ.4.77 కోట్లు, కొడవలూరు మండలంలో 3,590 కుటుంబాలకు రూ.3.87 కోట్లు, విడవలూరు మండలంలో 4,683 కుటుంబాలకు రూ.3.36 కోట్ల మేర ఉపాధి లభిస్తుందని వివరించారు. గ్రామీణ కార్మికులు ఈ పథకాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని కుటుంబాల ఆర్థికాభివృద్ధికి ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీడీపీ కొడవలూరు మండల అధ్యక్షుడు నాపా వెంకటేశ్వర్లు నాయుడు, ఎంపీడీవో వెంకట సుబ్బారావు, ఏపీడీఓ మృదుల, ఈసీ సోఫియా సుల్తాన్, టెక్నికల్ అసిస్టెంట్ సుప్రజ, సొసైటీ చైర్మన్ బద్వేల్ వినీల్ రెడ్డి, డేగ దయాకర్ రెడ్డి, కాకి సీనయ్యతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆకాష్ లో ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు



**నెల్లూరు, జులై 2 ప్రభాతవార్త-విద్య** అంతర్జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలోని స్థానిక ఆకాష్ ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ లో పూర్వ విద్యార్థుల సన్మాన కార్యక్ర మాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్యఅతిథిగా శ్రీ వెంకటేశ్వర గ్రూప్ ఆఫ్ కాలేజ్ ఛైర్మన్ డాక్టర్ పెద్దిశెట్టి సునీల్ కుమార్ పాల్గొని పూర్వ విద్యార్థులను శాలువాలు కప్పి, పుష్పగుచ్చాలు అందించి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రాణం ఇచ్చిన దేవుడి తరువాత మనిషి ప్రాణాన్ని కాపాడే శక్తి కేవలం ఒక్క డాక్టర్ కు మాత్రమే ఉందని, అందుకే వైద్య వృత్తి ఎంతో ఉత్తమమైన వృత్తి అని పేర్కొన్నారు. విద్యార్థులు అందరూ బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. రానున్న రోజుల్లో ఆకాష్ ఇన్స్టిట్యూట్ మరెంతో మంది విద్యార్థులను డాక్టర్లుగా మలచాలని కోరారు. అనంతరం డాక్టర్స్ డే సందర్భంగా వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.బ్రాంచ్ మేనేజర్ కాంతి కిరణ్, అడ్మిన్ యాసిన్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయ హుండీ లెక్కింపు



**నెల్లూరు, జులై 2 ప్రభాతవార్త-విద్య** నగరంలోని స్థానిక దర్గామిట్టలో వెలసియున్న శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయ హుండీని గురువారం ఆలయ ఈఓ, జిల్లా దేవాదాయశాఖ అధికారి కోవూరు జనార్ధన్‌రెడ్డి, ఇతర దేవాదాయశాఖ అధికారులు,ఆలయ పాలక మండలి సభ్యులు, ఆలయ సిబ్బంది సక్షమంలో లెక్కించారు. ఈ ఏడాది మార్చి24 వతేదీ నుండి గురువారం వరకు 100 రోజుల కాల పరిమితితో హుండీని తెరిచారు. కాగా రూ.2776 900 నగదు హుండీనుండి రాగా అన్నదాన హుండీ నుండి రూ. 89098 నగదు వచ్చింది. ఈ సందర్భంగా దేవాదాయశాఖ అధికారి కోవూరు జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతు 100 రోజుల కాల పరిమితిలో హుండీని లెక్కించటం జరిగిందని, హుండీ, అన్నదాన హుండీ నుండి మెత్తంగా రూ.2865998 నగదు రావటం జరిగిందన్నారు. భక్తులు ఇచ్చే విరాళాలతో ప్రతి శుక్రవారం ఆలయంలో భక్తులకుభారీ స్థాయిలో అన్నదానం జరుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పర్య వేక్షకులుగా వేణుగోపాలస్వామి దేవస్థానం ఈఓ శ్రీనివాసరావు, దేవాదాయశాఖ అధికారి శ్రీనివాస బాబు, ఆలయ ధర్మకర్తలమండలి ఛైర్మన్ శిరీష, సభ్యులు నరేష్, జమున, దోరబాబు, ప్రధాన అర్చకులు సూరావర్జుల రఘురామమూర్తి, ఆలయ సిబ్బంది, పోలీసు అధికారులు, బ్యాంకు అధికారులు, పాల్గొన్నారు.

## జెడ్పీ సీఈవోని కలిసిన పిఆర్ అసోసియేషన్ నాయకులు



**నెల్లూరు, జులై 2 ప్రభాతవార్త – కలెక్టరేట్** జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం జడ్పీ ముఖ్య కార్యనిర్వాహణాధికారిగా వసుమతి పదవి బాధ్యతలు చేపట్టిన కారణంగా,జడ్పీ డిప్యూటీ సీఈవో వై బ్రహ్మయ్యని పంచాయతీరాజ్ మినిస్టీయల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నెల్లూరు జిల్లా ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు శ్రీలక్కాకుల పెంచలయ్య కార్యదర్శి వి దేవ ప్రసన్నకుమార్, ఆర్గనైజర్ సెక్రెటరీ ఓ తనూజ్ కుమార్, స్టేట్ కౌన్సిలర్స్ బి రమేష్, బివి రమేష్ బాబు, టైపిస్టు కార్తీక్, ఏపీ ఎన్జీవో మహిళా నాయకులారా కే ప్రసన్న, కె అన్నపూర్ణ, పి సునీత తదితరులు పాల్గొన్నారు. నాలుగో తరగతి ఉద్యోగులు కె. భీమ్ రెడ్డి, ఎస్‌కె. మాబాషా తదితరులు పాల్గొన్నారు